నిఖిల  తంత్రాలు

శ్రీ ప్రత్యంగిరా
త్యా తంత్రం

-శ్రీ మధుసూదన సరస్వతి



శ్రీ ప్రత్యంగిరా - కృత్యా తంత్రం

(THE ENERGY WHICH UPLIFTS YOU & DESTROYS YOUR ENEMIES)

మంత్ర వ్యాఖ్యానకర్త :

పూజ్యగురుదేవులు శ్రీ స్వామి మధుసూదన సరస్వతీ

హైదరాబాద్

పరిష్కర్త :

ఆచార్య హరి శివకుమార్

సహాయకులు :

భద్రరావు స్వామి



ప్రకాశకులు : ☎ 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,

కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533 101.

 2018 వెల : 450-00

శ్రీ ప్రత్యంగిరా - కృత్యా తంత్రం

SRI PRATYANGIRA - KRUTYA TANTRAM

- పూజ్యగురుదేవులు శ్రీ మధుసూదన సరస్వతీ హైదరాబాద్
9966820118

పరిష్కర్త :
ఆచార్య హరిశివకుమార్

టైటిల్ డిజైన్ :
తారా నగేష్

ప్రకాశకులు :
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533 101.

విషయసూచిక







XIIII. శ్రీ హనుమత్ ప్రత్యంగిరా విభాగము



ముందుమాట

పూర్వకల్పాలలో దేవదానవులకు యుద్ధం జరిగినప్పుడు, దేవతలు ఓడిపోయారు. శ్రీమన్నారాయణుని సుదర్శనం కూడా వ్యర్థం అయింది. ఇక ఆదిపరాశక్తే దిక్కని గ్రహించిన పరమశివుడు శత్రుసంహారం కొరకు అంబను స్మరించగా ఆవిడ ఆవిర్భవించి దానవ సంహారం చేసింది. ఆ తల్లి ఒక్కొక్క దేవతకు ఒక ప్రత్యేక రూపంలో మొత్తం 64 రూపాలలో దర్శనమిచ్చింది. ప్రతిపక్ష నాశిని, ప్రతి మంత్ర భక్షిణి అవడంవల్ల ఆవిడ "ప్రత్యంగిర" అని, చేయబడింది కనుక "కృత్య" అని, అథర్వణ మంత్రాలలో అర్చించబడేది కనుక "అథర్వణ భద్రకాళి" అని, లోన నిలిచి బాగా రక్షించేది కనుక, శత్రువులకు ఊపిరాడకుండా చేసేది కనుక "నికుంభిల" అని పిలువబడింది. అనులోమంలో "జాతవేదసిదుర్గా" మంత్రంగాను, విలోమంలో "ఆగ్నేయాస్త్రం" గానూ ప్రతిలోమ విధానంలో "దుర్గా కృత్య" గానూ "జాతవేదసేసునవామ" అనే మంత్రం పేర్కొనబడింది. శివుడు దర్శించిన కృత్య శివకృత్యగానూ, బ్రహ్మ దర్శించినది బ్రహ్మ కృత్యగానూ, విష్ణువు దర్శించినది "నారాయణి ప్రత్యంగిర" గానూ పిలవబడ్డాయి. వైష్ణవ దేవతలు దర్శించిన మంత్రాలు ప్రత్యంగిరలని, శైవదేవతలు దర్శించినవి కృత్యలని ఒక తాంత్రికుడు నాకు వివరణ నిచ్చాడు. దీనికి ప్రమాణం ఎక్కడ ఉందో వెతకాలి?

కేవలం త్రయీ వేదాలనే ఒప్పుకునే వారికి ప్రత్యంగిర - కృత్యాదులు మొత్తం అన్నీ తాంత్రికాలే. అథర్వణాన్ని వేదంగా ఒప్పుకునేవారికి మాత్రం ఈ ప్రకరణం ఇటు వైదీకము అటు తాంత్రికము కూడా అవుతుంది. ఈ గ్రంథ మంత్ర వ్యాఖ్యాత, సంకలనకర్తకు మాత్రం వేదము, తంత్రం రెండు వేరుగా ఏనాడూ కనపడలేదు. అందుకే ఒకవైపు వేదసూక్తాలను వివరిస్తూ, మరోవైపు తాంత్రిక గ్రంథాలు రచిస్తూ కనిపిస్తాడు. అథర్వణ వేద, శౌనక సంహితలో 10 కాండాలలో దాదాపు 39 సూక్తాలలో, పిప్పిలాదశాఖలో ఈ మంత్రాలు కనిపిస్తాయి. వీటి ప్రయోగ విధానాలు నారద తంత్రంలో ఉన్నాయి. మంత్రాలు ఏవైనా అభిచార కర్మలకు (ప్రతీకారంలో, ద్వేషంలో ఇతరులకు హాని చేసే సంకల్పంతో చేసే ప్రయోగాలు) వాడినప్పుడు దూషనీయాలై, శాంతి. పౌష్టిక కర్మలకు (గ్రహ, పాపశాంతి మొ॥, శారీరక మానసిక పుష్టి కొరకు అంటే ధర్మబద్ధ కామపూర్తి, అర్థప్రాప్తి, ఆరోగ్యం కొరకు చేసే ప్రయోగాలు) వాడినప్పుడు భూషణాలై నిలుస్తాయి.

ఆగ్నేయాస్త్ర మితి ప్రోక్తం విలోమప్రథితో మనుః ।
పూర్వోక్తా ఏవ మున్యాద్యాః షడంగాని విలోమతః ॥
అతి దుర్గేయ మత్యాద్యా షడంతా త్రిష్టు బీరితా ।
అతిదుర్గా మనుశ్చాయం యద్దినాస్త్రమితీర్యతే ॥
ప్రతిలోమ మిమం మంత్రం కృత్యాస్త్రం పరిచక్షతే ।
దుర్వర్ణాంతాథ గాణ్యాద్యా గాణిదుర్గా సమీరితా ॥
విశ్వాద్యా త్ర్యక్షరాంతా సా విశ్వదుర్గా సమీరితా ।
సింధ్వాద్యా నావకారాంతా సింధుదుర్గా నిగద్యతే ॥

ఈ పై శాస్త్ర ప్రమాణాన్ని ఆధారంగా చేసుకొని "దుర్గా తంత్రం" లో అతి దుర్గా (దినాస్త్రం), గాణిదుర్గా, విశ్వదుర్గా, సింధుదుర్గా మంత్రాలు వివరించబడ్డాయి. ఇక ఇప్పుడు ఈ కృత్యా - ప్రత్యంగిరా ప్రకరణంలో ఆగ్నేయాస్త్రం, దుర్గా కృత్య ఇస్తున్నాము. ప్రత్యంగిరలు, కృత్యలు కొన్ని ఋగ్వేద పరిశిష్టంలో కూడా కనిపిస్తాయి.

(బ్రహ్మకృత్య) మొదలైనవి ఋగ్వేదంలోవే సస్వరమైన ఈ వేద మంత్రాలను గురుముఖతః అధ్యయనం చేస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. అనేక కృత్యలు ప్రత్యంగిరలు సమాహారంగా చేయబడి శ్రీవనదుర్గా మహావిద్య అనే పేరుతో, ప్రత్యంగిరా ఋక్ పారాయణ క్రమం అనే పేరుతో రుద్రయామళంలో కనిపి స్తాయి. (ప్రత్యంగిరా ఋక్ పారాయణ క్రమం విపులంగా ఇస్తున్నాము.)

కొన్ని కృత్యలు (శివకృత్యాదులు) సిద్ధించుకునే తాంత్రిక విధానాలు, వాటి ప్రయోగ విధానాలు, అలాగే కొన్ని ప్రత్యంగిరా మంత్ర తాంత్రిక విధానాలు ప్రయోగ విధానాలు ఈ గ్రంథంలో ఇచ్చాము. తంత్ర సాధన విధానము గానీ, ప్రయోగ విధానాలు గానీ అంగన్యాస కరన్యాసాలు కలిగిన కొన్ని మంత్రాలకు ఇవ్వలేదు. వాటి సంగతి ఏమిటి? ఏ ఒక్క ప్రత్యంగిరా మంత్రానికై ఇచ్చిన సాధన విధానాలు, ఫలితాలు అన్ని ప్రత్యంగిరలకు వర్తిస్తాయి. అలాగే కృత్యల విషయం కూడా. తాంత్రిక సంప్రదాయంలో పంచకాళికా విద్య ఒకటి. 1. ప్రత్యంగిర 2. అధర్వణ భద్రకాళి 3. శరభకాళి 4. దక్షిణ కాళి 5. తారా - ఇవే పంచకాళికలు. ఇదే క్రమంలో వీటికి సాధన చేయడం సంప్రదాయం. ఈ గ్రంథం ప్రత్యంగిరా - కృత్యలకు మాత్రమే పరిమితమైనందున మొదటి రెండు మంత్రాలు వాటి సాధన విధానాలు మాత్రమే. ఇక్కడ ఇవ్వడం జరిగింది. దశమహావిద్యా తంత్రం, శాక్తేయంతంత్రం అనే పేర్లతో రాబోతున్న తక్కిన గ్రంథాలలో మిగతా మూడు విద్యలు ఇవ్వడం జరుగుతుంది.

నేను శ్రీవిద్యా కృత్యను నిర్మించినప్పుడు దానిని ఒక తాంత్రికుడు చూచి సాత్వికమైన బ్రహ్మకృత్య ఎక్కడ - ఉగ్రమైన శివ, విష్ణు కృత్యలెక్కడ అని, అవి ఏ విధంగా కలుస్తాయి అన్నారు. మద్గురుదేవులు శ్రీనిఖిలేశ్వరానంద స్వామివారు (శ్రీనారాయణదత్త శ్రీమాలి) నిర్మించిన దశమహావిద్యా మంత్రాన్ని మా గురుభాయి అయిన ఆతాంత్రికుడు జపించలేదా? 6 ఉగ్రవిద్యలు 4 సాత్విక విద్యలు ఎలా కలిసి ఏకమైనాయి? దత్తరూపంలో త్రిగుణాలకు అధిష్ఠాతలైన త్రిమూర్తులు ఎలా కలిసి పోయారు? ఇంకా సాధకస్థితిలో ఉన్న మనలో మాత్రం ఈ మూడు కోణాలు కలిసిలేవా? అసలు అనుభవాన్ని మించిన జ్ఞానం ఎక్కడ ఉంది? నేను ఎన్నోసార్లు తంత్ర ప్రయోగాలను వెనక్కు తిప్పడానికి, భూతప్రేతాలను ఎదుర్కోవడానికి, శ్రీవిద్యా కృత్యను ఉపయోగించి విజయాన్ని పొందాను. ఇందులో సందేహం ఏమీలేదు.

"నికుంభిల"గా పిలవబడ్డ ఈ విద్యను ఇంద్రజిత్తు వాడేవాడని రామాయణంలో కనిపిస్తుంది. యుద్ధానికి వెళ్లేముందు జంతుబలులు ఇస్తూ అతడు ఈ ప్రత్యంగిరా హవనం చేసి అజేయుడై యుద్ధభూమికి వెళ్ళి, యుద్ధంలో యముడిలాగా విజృంభించి శత్రుసంహారం చేస్తాడని, కనుక ప్రస్తుతం అతడు చేస్తున్న యజ్ఞంలో విఘ్నం కలిగించ మని విభీషణుడు చెప్పగా వానరులు వెళ్ళి అతడి యజ్ఞాన్ని ధ్వంసం చేశారని, అలా పూర్తికాని యజ్ఞం నుండే యుద్ధానికి తరలి వచ్చాడు కనుక అతడిని సంహరించడం లక్ష్మణుడికి సాధ్యం అయిందని రామాయణంలో వ్రాయబడింది. ఇక ఇంతకన్నా విశ్లేష ణలు నేనేమి ఇవ్వగలను? అనేకసార్లు ప్రత్యంగిరా ఋక్ యజ్ఞం చేసి నేనుకూడా అనేక మందికి తమ పనులు సాధించి పెట్టాను. మా గురు దేవులను స్మరించి వారి ప్రసాదంగా అందుకో బడుతున్న ఈ తంత్ర గ్రంథాన్ని శ్రద్ధా భక్తులతో, ఏకాగ్రత చిత్తంతో, చిత్తశుద్ధితో కేవలం



మీ విజయం మీద ఆత్మ రక్షణమీద మాత్రమే మనసు నిలిపి, పాపచింతన అన్యులహాని లేకుండా ఈ సాధనలు చేసిన వారికి తప్పక శుభఫలితం లభించగలదు. అస్త్ర విద్యలలో కెల్లా శ్రేష్ఠమైంది సుదర్శనచక్రాస్త్రం. శాపగ్రస్తమైన ఈ చక్రాధిష్ఠాన దేవత కార్తవీర్యార్జుడిగా (సహస్ర బాహువు) ప్రసిద్ధికెక్కారు. కార్తవీర్యార్జనుడి కన్నా ఏ శాపములేని సుదర్శనాస్త్రమే సర్వశ్రేష్ఠమైంది. కానీ ఆ అస్త్రం కూడా వ్యర్థమైనప్పుడు ప్రతిమంత్రభక్షిణి అయిన ప్రత్యంగిర కార్యాన్వితమైంది. కనుక ఇదే సర్వ శ్రేష్ఠమైంది అని గ్రహించాలి.

పిప్పలాద శాఖీయమైన పరిశిష్టంలోని ప్రత్యంగిరా ఋక్ సూక్తం గురించి మరో గొప్ప విషయం మనకు పెద్దలు చెప్పారు. కలియుగంలో లోభులైన గురువులు డబ్బుతీసుకొని అయోగ్యులైన శిష్యులకు దీక్షనిస్తూ, డబ్బులేని యోగ్య శిష్యులను దూరంగా ఉంచడంవల్ల యోగ్యత లేనివారు మంత్రాలు గ్రహించి వాటి ప్రభావాన్ని తట్టుకోలేక వాటిని విడిచి పాపం చేసినవారు అవుతున్నారు. అలాగే యోగ్యులు గ్రంథాల నుండి మంత్రాలను సేకరించి అనుష్ఠించి గురువు అనుమతి లేకనే సాధన చేసిన పాపానికిలోనౌతున్నారు. ఈ పాపాన్ని పోగొట్టుకోవడానికి ప్రత్యంగిరను భజించాలి.

శ్రీదేవీ భాగవతం, సూత సంహిత, మహాకాల సంహితలలో చెప్పిన దాని ప్రకారం వేద విరోధంకాని తంత్రాలను వేదాలతో సమానంగా ప్రమాణంగా స్వీకరించాలని ఉంది కనుక, మేము ప్రత్యంగిరను ప్రమాణంగా తీసుకుంటున్నాము అంటారు వైదికులు. కానీ వేదాలలో ఉన్నవి ఏమిటి?వేదాధ్యయనం (వేదమంత్రాల పారాయణం) నిష్కామ కర్మ, పవిత్రమైన ధర్మమార్గ జీవనం. కాని ధర్మబద్ధమైన కోరికలు తీరకపోతే? కేవలం పూర్వజన్మలకు కర్మల ఫలితంగా వచ్చిన ప్రారబ్ధంగా ఈ జీవితాన్ని స్వీకరించి బాధపడుతూ, నలుగుతూ బ్రతకడమేనా మరి పరమపురుషుడి నుండి ఉత్పనమైన ఈ జీవులకు పురుషార్థం లేదా? యత్నం విడనాడాలా? ప్రారబ్ధంకూడా ఒకప్పటి తమ కర్మ జనితమే కదా దానికి కర్త తానే అయినప్పుడు దానిని ధ్వసం చేయడానికి తానెందుకు ప్రయత్నించకూడదు? అలా ప్రయత్నం చేయడమే తంత్రం.

అసలు విగ్రహారాధన, మంత్రానుష్ఠానాలు, కామ్య కర్మలు (అవి వైదీక మంత్రాలతో చేసినా) అన్నీ తంత్రాలే అవుతాయి. తంత్రం అంటే ప్రక్రియ అని అర్థం-ప్రక్రియ లేవీ వేదంలో లేవు. ఇవి లేకుండా జీవికి మనుగడ లేదు. శ్రీ గురు దేవుల ఈ భావనలను మీముందు ఉంచడానికి నేను చేస్తున్న రెండవ ప్రయత్నమే ఈ గ్రంథం.

"బహు జన సుఖాయ, బహు జన హితాయ"

- స్వామీ మధుసూదన సరస్వతి



మూడవ ముద్రణకు ముందుమాట...!

సరియైన ప్రూఫ్ రీడర్స్‌లేక అనేక తప్పులతోవచ్చిన 2 ముద్రణలను పరిష్కరించి ఇచ్చిన ఆచార్య హరి శివకుమార్ గారికి కృతజ్ఞతలు.



అఘోరప్రత్యంగిర (శివ కృత్యం) సాధన కఠినతరమై చాలామంది చేయలేకపోతు న్నారు. అందువల్లనేను దానికి రుద్ర సంపుటితంలో ఇస్తున్నాను దానిని ఎవరైనా 48 రోజులు పారాయణంగానీ లేక రుద్రాభి షేకంగానీ లేక హవనంగానీ చేసుకుంటే సిద్ధిస్తుంది.

అలాగే నారాయణి ప్రత్యంగిర (విష్ణుకృత్య) ను పురుషసూక్తంలోనూ, లక్ష్మి (మాయా) కృత్యను శ్రీసూక్తం లోనూ సంపుటీకరించి ఇస్తు న్నాను. వీటినికూడా 48 రోజులు ఎవరైనా పారాయణ, అభిషేక, హవనాలతో సిద్ధింపచేసుకోవచ్చు.

ప్రసిద్ధులైన కళాకారులు నగేష్‌గారు, హనుమత్‌ప్రత్యంగిరను నా సలహాకు అనుగుణంగా తీర్చిదిద్దారు వారికి నేను కృతజ్ఞుడిని.

అమృతమథన నిఖిలదత్త ట్రస్ట్ తయారవుతున్నది. కృష్ణాజిల్లా నందిగామ్‌లో "నిఖిలదత్త పాదుకాక్షేత్రం" అంతరించబోతోంది. అందులో ఈ హనుమత్‌ప్రత్యంగిర 34 తలలు, 16చేతులతో, 13 అడుగుల మూర్తిగా రూపుదిద్దుకోబోతోంది. దాతలు ముందుకు రావాలని వేడుకుంటున్నాను. దాతలు డా. యస్. రవి సెల్ : 9490116672 ను సంప్రదించగలరు.

పూజ్యగురుదేవుల నిఖిలేశ్వరానందస్వామివారి మార్గదర్శనంలో హనుమత్ ప్రత్యంగిరా ఖడ్గము నిర్మించబడి 15 రకాలుగానూ అనులోమవిలోమ ప్రతిలోను విధానా లలోనూ ఈ గ్రంథంలో ఇవ్వబడుతోంది. 100కోట్లజపంతో తత్‌దశాంశ తర్పణ హవ నాలలో ఈ 13 అడుగుల మూర్తిని ప్రతిష్ఠించే కార్యక్రమంలో సాధకులంతా సహకరించ గలరని ప్రార్థన. ఇటువంటి సాధకులు శ్రీ భద్రరావు స్వామివారిని సంప్రదించగలరు. సెల్ : 9989198328. ఖడ్గమాలా నిర్మాణంలో సహకరించిన భద్రరావు స్వామివారికి కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

-మధుసూదన సరస్వతి



ఒక్క మాట...!

శ్రీ శివ సంకల్పం నుండి పుట్టిన ప్రత్యంగిర శివమానసపుత్రిక. ఈమే తంత్రగాయత్రి. ఈవిడే త్రిశక్తి సమన్విత దుర్గ. స్త్రీలు తమ మాసధర్మాలు సరిచేసుకోవడం కొరకు ఈ సాధనలు ఆచరించవచ్చు. సముద్ర తీరాలలో, అరణ్య భూములలో, కొండలలో ఈ సాధనలు త్వరగా సిద్ధిస్తాయి. వామ తాంత్రికులు ఈవిడను పంచమకార మార్గంలో, శ్మశానాలలో అర్చిస్తారు. నింద్య నీయమైన ఈ మార్గాలను విడనాడి, ఈ అమ్మను సాత్వికమార్గాలలోనే ఆత్మ రక్షణ కొరకు, సుఖభోగప్రాప్తి కొరకు (ధర్మమార్గంలో) ముక్తి కొరకు అర్చించాలి అనేది పెద్దల నిర్ణయం. ప్రత్యంగిరా హవనాలు, సాధనలు, అష్టమి, పౌర్ణమి, అమావాస్యలలో ఎక్కువగా ఆచరిస్తారు. వనదుర్గ, ప్రత్యంగిర ఇరువురూ ఒకరే అనేది ఈ మంత్ర వ్యాఖ్యాత దర్శనం. నదీ గర్భాలలో త్వరగా ఈ విద్య సిద్ధిస్తుంది అనేది అనేక మంది తాంత్రికుల అనుభవం. ఈవిడ కదంబ వృక్షంలో నివసిస్తుంది. కనుక ఆ చెట్టుక్రింద ఈవిడ మంత్రం త్వరగా సిద్ధిస్తుంది. ఈ సాధన చేసేవారు మీసం గొరిగించుకొని, ముఖానికి కాళ్ళకు పసుపు రాసుకొని, అరటిఆకులో ఏకభుక్తం చేస్తూ, మంత్ర సిద్ధిపొందవచ్చు. జరాసంధుడు ఈవిడను గదాధరిగానూ, ఛిన్నమస్తగానూ సిద్ధించుకున్నాడు. అన్ని నదులకన్నా గంగానదీ గర్భంలోగానీ, గోదావరీ గర్భంలోగానీ ప్రత్యంగిర త్వరగా సిద్ధిస్తుంది. కృష్ణుడు ఈ అమ్మను కన్యకా పరమేశ్వరిగా, నారాయణిగా (నారాయణి ప్రత్యంగిరగా) సిద్ధించుకున్నాడు. గోకులానికి ఈవిడే ఇష్టదేవత. కనుక ఈవిడను అర్చించిన వారికి గోసంపద వృద్ధి పొందుతుంది. ఘంటా కర్ణుడనే యక్షుడు ఈవిడను "చంద్రఘంట" అనే రూపంలో (నవదుర్గలలో ఈవిడ మూడవది) సిద్ధించుకొని, ఆవిడకోరికపై ఆవిడను కర్ణాభరణంగా ధరించాడు. కనుకే ఇతడికి ఘంటాకర్ణుడనే పేరు వచ్చింది. తంత్రాలలో అంజనసిద్ధికి ఈవిడే అధిష్ఠాన దేవత అని చెప్పబడింది. మరోచోట చిత్తవృత్తులను కదిలించే చేతనగా ఈవిడ చెప్పబడింది. మానసాదేవి రూపంలో హరిద్వారంలో కొండమీద ఈవిడ పూజలందుకుంటున్నది.

ఈవిడను ఉపాసించే సాధకులను, వారికి తెలియకుండానే వారి ఛాయా రూపంలో వెంట ఉండి కాపాడుతుంది. కొందరు ఈవిడను గుమ్మడి పూలతో అర్చించడంకద్దు. అల్లనేరేడు పండ్లను ఈవిడకు నైవేద్యముగా పెడతారు.

ఈవిడకు గుడి కడితే ఢక్కా (డోలు) నాదం ఆ గుడిలో నిరంతరం వినబడేట్టు చేయాలి అంటారు పెద్దలు. న్యాయ స్థానాలలో కండ్లకు గంతలు కట్టబడి చేతిలో త్రాసు ఉండే దేవత ఈవిడే. అంటే ఆధర్మాన్ని ఖండించడం, అధర్మాత్ములను దండించడం ఈవిడ చేసేపని. నందుడి ఇంట పుట్టి వసుదేవుని కారాగారానికిచేరి, కంసుడికి, ఎనిమిది భుజాలతో దర్శనమిచ్చిన ప్రత్యంగిర ఈవిడే. నర్మదా నదీ రూపంలోనూ, యమసోదరి యమునా. నదీరూపంలోనూ ఈ భూమిమీద ప్రవహిస్తున్నది ఆతల్లి. నగ్నరూపంలో తాంత్రికుల చేత పూజించబడే ఈవిడ నిగమాచారుల్లచేత ఋక్కులతో అర్చించబడుతోంది. పున్నాగ చెట్టు పుష్పించే ఋతువులో, ఆ చెట్టుక్రింద సాధన చేసిన వారికి ఈవిడ తర్వగా సిద్ధిస్తుంది.

భరద్వాజ మహర్షి ఈవిడ అంశలోనే జన్మించాడు. శాక్తేయ దర్శనాల ప్రకారం ఈవిడ మూలాధార నివాసిని. వంధ్యా స్త్రీలు (సంతానంలేని స్త్రీలు) ఈవిడనారాధించి సంతానం పొందుతారు. మహామారి (అమ్మవారి) రూపంలో ఆవేశించే ఈవిడను అధర్వణ భద్రకాళి మంత్రాలతో శాంతింపచేస్తారు. మొలకెత్తించిన యవలు ఈవిడకు నైవేద్యంగా పెడతారు. అసలు ఈ విద్య హైందవవిద్య కాదని యవనుల నుండి వచ్చిందని కొందరు చరిత్రకారులు అపోహపడతారు. ప్రపంచగ్రంథ సముదాయాలలో కెల్లా అత్యంత ప్రాచీనమైనదిగా ఒప్పుకోబడే ఋగ్వేదంలోనే ఈవిడ మంత్రాలు కన్పిస్తాయి. గనుక, ఇది వేద విద్యనే అని చెప్పవచ్చు. ఈవిడ వేదవిద్య అయినా "నిరూఢ పశుబంధ" యజ్ఞాలలో యూపస్తంభాన్ని (పశువును తాటితో కట్టి ఉంచే కొయ్య) ఆశ్రయించి బలులు స్వీకరిస్తుంది. అందుకే శ్రీచక్రంలోని బలిదేవత ఈవిడేనని చెప్పవచ్చును.

అరణ్యవాసం చేసిన శ్రీరాముడు, నలుడు, పాండవులు ఈమెనారాధించి తిరిగి రాజ్యాలు పొందారట. ఈవిడ రాగిణీవిద్యలకు, హృదయానికి అధిష్ఠాత్రిఅని చెప్పబడింది. కనుక గుండెనొప్పి వచ్చినవారు ఈవిడనారాధించి స్వస్థులు కావచ్చు. రోదసిలో ఒక గ్రహం రూపంలో కూడా ప్రత్యంగిర నిలిచి ఉన్నది ఉంటాయి తంత్రాలు.

ఈవిడ ఆరాధనలో కారాగార బంధాన్ని తెంచుకున్న వారు ఎందరో ఉన్నారు. ప్రత్యంగిరా సాధనలో ఏలినాటిశని దోషం తొలగిపోతుంది. శని వాడే శంఖం ప్రత్యంగిర అని పిలవబడుతుంది. హోలి రోజు హోలికాగ్ని రూపంలో అర్చించబడేది ప్రత్యంగిర. ఈవిడే లోపాముద్రగా ఈ భూమిమీద అవతరించింది.

నేను ప్రత్యంగిరా తంత్రం వ్రాస్తున్నప్పుడు ఈ పేరు అసలు జీవితంలో ఎప్పుడు విననివారే చాలా మంది కనిపించారు. వారికొరకు నాకు తెలిసినన్ని వివరాలు ఇక్కడ పొందు పరచడం జరిగింది. ఇది సాధనకు ప్రాధాన్యతనిచ్చిన తంత్ర గ్రంథం. పరిశోధనాత్మక గ్రంథంకాదు. కనుక ప్రత్యంగిర పుట్టు పూర్వోత్తరాలు విశ్లేషించ వలసిన పని నాకు లేదు. నేను అందించిన ఈ వివరణ వల్ల సాధనలకు శ్రీ ప్రత్యంగిరలో శ్రద్ధ, భక్తి పెరిగితే నేను ధన్యుడిని...

-మధుసూదన సరస్వతి





ప్రత్యంగిర కృత్యా తంత్రం - ప్రయోజనాలు

1. ప్రత్యంగిర ఉపాస ఎందుకు చేయాలి?

ప్రత్యంగిర సనాతనమైన ఋగ్వేదీయశక్తి. ఇది పరిశిష్టాలలో ఉన్నది (పరిశిష్టం అంటే మిగిలిన ముక్క అని అర్థం). కనుక ఈ శక్తిని అథర్వణ విద్యగా పేర్కొంటారు. (ఋగ్, సామ, యజుర్వేదాలలో మిగిలిన ముక్కలన్నీ కలిసి అథర్వణవేదంగా పేర్కొన బడతాయి.) వేదకాలం నుండి ఈ ఉపాసన కొనసాగుతున్నది. విశ్వామిత్రాది ఋషులు ఈ శక్తిని ఉపాసిం చారు. అయితే దివ్యమైన సుదర్శన, నారాయణ, పాశుపత, బ్రహ్మ మొదలైన అస్త్రాలయొక్క పిశాచరూపం గనుక వేదమార్గవలంబులు అనుష్ఠించకూడదు అని కొందరంటారు. కానీ నేను నా స్వీయానుభవంతో పెద్దల గురువుల అనుమతితో ఉపాశిస్తున్నాను, దీని నుండి లాభం పొందు తున్నాను. వనదుర్గను ఆత్మరక్షణ కొరకు, ప్రత్యంగిరను శత్రుసంహారం కొరకు అనుష్ఠిస్తారు. మనలోనే దాక్కొని మనలను పతనం చేసేవి, సుఖాన్ని ఇస్తున్నట్టుగా నటిస్తూ దుఃఖాన్ని ఇచ్చేవి అయిన కామం క్రోధం మొదలైన శత్రువులను సంహరించడానికి కూడా ఈ విద్య ఉపయోగపడుతుంది. కొందరుమాకు లోపలగానీ బైటగానీ శత్రువులు లేరు అన్న తరువాత ఈ విద్యను ప్రయోగిస్తే వారికి తెలియకుండానే వారికి ఉన్న శత్రువులు నశించడం మేము ఎరుగుదుము. ఈ విద్యను ధనప్రాప్తికి ఉపయోగించడం మనకు పురాణాలలో కనిపిస్తుంది. (లక్ష్మి (మాయా) ప్రత్యంగిర) ఈ విద్యానుష్ఠానంలో ఆరోగ్యాన్ని పొందినవారు ఎందరో ఉన్నారు.

2. ప్రత్యంగిర ఉపాసన ఎవరు చేయాలి?

ధనం కావలసినవారు, ఆరోగ్యాన్ని కోరుకునేవారు, అప్పుల పాలైన వారు, సంతానంలేనివారు, వివాహంకానివారు లేదా వేదవిద్యలలో శ్రద్ధ ఉన్నవారు ఎవరైనా ఈ విద్యనుపాసించవచ్చు.

3. ప్రత్యంగిర ఉపాసన ఎప్పుడు చేయాలి? ఆయా తిథులు, వారాలు, నక్షత్రాలు వివరించండి?

ఉపాసన అంటే ఈ విద్య (శక్తి) వద్దకు వెళ్ళి కూర్చోవడం అని అర్థం. అంటే రోజూ నియమం తప్పకుండా జీవితాంతం ఉపాసించాలి. నియమంతప్పక ప్రతి అమావాస్య పౌర్ణిమలకు రాత్రి సమయంలో హవనం

చేయాలి. ఆయాకోరికలు, అవసరాలు, ఎప్పుడు కలుగుతే అప్పుడే ప్రత్యంగిరా ప్రయోగాలు చేయవచ్చు. ఆయా విద్యలను ప్రత్యేక ముహూర్తాలు, తిథులు, ఆ ప్రయోగాలు అనుష్ఠానాలు ఎక్కడ తెలిపామో అక్కడే ఈ గ్రంథములో వివరించాము.

4. ప్రత్యంగిర ఉపాసన ఎలా చేయాలి?

ప్రత్యంగిరలు, కృత్యలు అనేకం ఉన్నాయి. ఒక్కొక్క విద్యకు ఒక్కొక్క రకమైన విధానాలు, పద్ధతులు, ఉన్నాయి. విధానం చెప్పకుండా వదిలిన విద్యలను ఏదైనా అమావాస్య, పౌర్ణమి, అష్టమి, చవితిలలో మొదలుబెట్టి సిద్ధికొరకు 11 రోజులు లేదా 21 రోజులలో రాత్రిపూట పశ్చిమ ముఖంగా లేదా, తూర్పుముఖంగాకూర్చొని నల్లని ఆసనం మీద నల్లని వస్త్రం ధరించి అఖండ దీపం వెలిగించి మొత్తం 1లక్షా 25వేలు మంత్ర జపం, నల్లని హకీక్‌మాలతోగానీ రుద్రాక్షమాలతోగానీ జపించాలి. (కేవలం నారాయణి ప్రత్యంగిరకు తులసీమాల ఉపయోగించవచ్చు.)

5. ప్రత్యంగిర ఉపాసన బెడిసికొట్టిన సందర్భాలు ఉన్నాయా?

ఏ ఉపాసనా బెడిసికొట్టదు. ఏదైనా విద్య మంచి చేయకపోగా చెడు చేసింది అంటే దాన్ని అనుష్ఠించే సాధకుడు నియమాలు సరిగ్గా పాటించ లేదని గ్రహించండి. అయితే నా స్వీయానుభవం ఒకటి వ్రాస్తాను. ఒకసారి నేను విజయవాడలో కొందరు ప్రత్యంగిరా, వనదుర్గా ఉపాసకుల కొరకు ప్రత్యంగిరా ప్రయోగంతో బాటుగా హవనంచేస్తే వారికి మంచి జరగకపోగా చెడుజరిగింది. నేను ఈ విషయం అమ్మవారిని అడిగితే కుసంస్కారాలను, దుష్టులను, కుబుద్ధులను అంతం చేయమనేగదరా నువ్వు సంకల్పించింది, నేను అదే చేశాను అన్నది. మేధావులు, విజ్ఞులు అయిన పాఠకులకు ఇంతకన్నా ఎక్కువగా వివరించవలసిన పనిలేదు.

6. ప్రత్యంగిర ఉపాసన ఫలించిన సందర్భాలు (స్వీయనుభవం) వివరించండి?

బస్సులలోనూ రైళ్ళలోనూ నేను చాలాసార్లు గంటలకొద్దీ నిలబడి ప్రయాణించ వలసినవచ్చేది. ఈ ఉపాసన ప్రారంభించిన తరువాత ఆ పరిస్థితికనీసం ఒక్కసారి కూడా కలగలేదు. ఇంతకుముందు ఉన్న దయనీయమైన ఆర్థికపరిస్థితి నాకు ఇప్పుడు లేదు. అమ్మదయతో నలుగురికి పెట్టగలుగు తున్నాను. నాలోని కుసంస్కారము కామక్రోధాలు అదుపులో

ఉన్నాయి. ఈ ఉపాసన ప్రారంభించిన తరువాత అనారోగ్యం పాలైన సంఘటనలు ఒకటి రెండు మినహాయించి పెద్దగాలేవు. ఆ ఒకటి రెండు సార్లుకూడా వెంటనే కోలుకోగలిగాను. ఇంతెందుకు అదిపూడి సాయిరామ్ సాయిపీఠంలో గుంటూరులో ఈ హవనం ఒకసారి చేసినందువల్ల ఎంతో లాభ పడ్డాడు.

7. ప్రత్యంగిర ఉపాసన ఇళ్ళలో చేయవచ్చా? ఆడవాళ్ళు ఉండవచ్చా? గుడిలో చేయాలా?

ప్రత్యంగిర బుక్‌పారాయణం ఇండ్లలో చేసుకోవచ్చు. శుచిశుభ్రం, మడిఆచారం పాటించాలి. ప్రత్యంగిరా మందిరాలు తక్కువగా ఉన్నాయి. శ్రీ సిద్ధేశ్వరానందస్వామివారు అనుమతిస్తే వారి సిద్ధకాళీపీఠం (గుంటూరు) కుర్తాళం సిద్ధేశ్వరాపీఠం, విశాఖపట్టణ లలితాపీఠంలో ఆ పీఠాధిపతి అనుమతితో చేసుకోండి. లేదా ఏశాక్తేయ (అమ్మవారి) మందిరంలోనైనా చేసుకోవచ్చును. ప్రత్యేకంగా సాధనకు ఒక గది ఉంటే అక్కడ రాత్రిపూట జపం, హోమం చేసుకోవచ్చు.

8. ప్రత్యంగిర ఉపాసనకు కావలసిన వస్తువులు ఏమిటి?


బుక్ పారాయణానికి ఏ వస్తువులు అవసరం లేదు. ఉపాసనకు యంత్ర (కృత్య, ప్రత్యంగిర, తాంత్రోక్త యంత్రాలు) కృత్య ప్రత్యంగిర మాలలు "మంత్ర తంత్ర యంత్ర విజ్ఞాన్, డా॥ శ్రీమాలామార్గ్, హయికోర్ట్ కాలనీ, జోధ్‌పూర్, (రాజస్థాన్) లేదా సిద్ధాశ్రమ్, 306 కోహట్ ఎన్‌క్లేవ్, పీతమ్‌పూర్, న్యూఢిల్లీ-34. ఫోన్ : 011-71822248, ఫ్యాక్స్ : 011-7196700" కు వ్రాసి తెప్పించుకోవచ్చు. (ఉత్తరాలు హిందీ, లేదా ఇంగ్లీషులో వ్రాయాలి.) లేదా 9948053066కు ఫోన్‌చేసి హైద్రాబాద్ నుండి తెప్పించుకోండి.

9. ప్రత్యంగిర ఉపాసనలో పాటించవలసిన నియమాలు, ఏమిటి?

ఆయా సాధనలు వివరించినప్పుడు నియమాలు, నిబంధనలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయగూడని పనులు అన్నీ వివరించాము. వీటిన్నిటికన్నా ముఖ్యమైనది- దయచేసి మనస్సును పవిత్రంగా ఉంచుకోండి, ఎవరి హానిని కోరి మీరు సాధన చేయకండి - ధర్మబద్ధమైన మీ కోరికలు, అవసరాలు తీరాలని సంకల్పించి సాధన చేయండి. మిమ్ముల్ని ప్రత్యంగిరామాత కాపాడుతుంది. అనుగ్రహిస్తుంది.

10. ప్రత్యంగిరా హవనంలో ఏయే పదార్థాలు వాడతారు?

ఏదైనా ప్రత్యంగిరా కృత్యం మంత్రాలు 1 లక్షా 25 వేలు జపించిన తరువాత దశాంశ హవనం (10 వేలు) తిప్పతీగతో చేస్తే మంత్రసిద్ధి కలుగుతుంది. ఇవికాక ప్రత్యంగిర హవనంలో ఆవునెయ్యి, గేదెనెయ్యి, ఆవాల నూనె, వేపనూనె, విప్పనూనె, ఆవాలు, ఉత్తరేణి, మిరపకాయలు (ఎండు), తేనే (విభీతకి), ఆవాలు, వెల్లుల్లి, ఉడుగు, మునగకాయలు, శొంఠి, పిప్పిళ్ళు, మిరియాలు, ఆముదము వాడతారు. సమిధలుగా (కట్టెలు) వేప, ఉత్తరేణి, తెల్ల జిల్లేడు, మునగ, మోదుగ, చంద్ర వాడతారు. తేనె, క్షీరాన్నం, చెరుకుగడ, సైంధవలవణం, జీలకర్ర మిరియాలతో హవనం ధనప్రాప్తినిస్తుంది. నల్ల ఈశ్వరి సమిధల హవనంతో అమ్మవారు సాక్షాత్కరిస్తుంది. తెల్లజిల్లేడు సమిధలు మిరియాలు, బర్రెనెయ్యి, నువ్వులతో హవనం తాంత్రిక ప్రయోగా లను నివారిస్తుంది. బ్రహ్మదండితో శత్రు సంహార చేయవచ్చు.





సమర్పణ

మా గురుదేవులు శ్రీ నిఖిలేశ్వరానందస్వామి (డా॥ నారాయణ దత్త శ్రీమాలిగారు) వారి అనుగ్రహంతో వ్యాఖ్యానించబడుతున్న "శ్రీనిఖిల తంత్రాలను" వారి శ్రీచరణాలలోనే సమర్పిస్తున్నాను.

- స్వామీ మధుసూదన సరస్వతి

పీఠిక



ప్రతంగిరా సాధన అత్యంత ప్రాచీనమైనది. ఈ దేవత అథర్వణ వేదంలో చాల శక్తిమంతమైనదిగా కనిపిస్తుంది. ఏ శత్రువు ఎంతటి ప్రయోగం చేసినా, దానిని నివారించటమే కాక తిరిగివెళ్ళి పంపిన వానినే చంపివేసే లక్షణం ఈ విద్యలో ఉన్నది. అథర్వణ ఋక్కులలో ఈ మంత్రదేవతకు కేవలం తేజస్సు మాత్రమే ఆకృతిగా-విద్యున్మయ మైన మూర్తిగా చెప్పబడింది. చాలా మంత్రాలలో బ్రహ్మశక్తిగా అంటే తపశ్శక్తిగా వర్ణనలు కనిపిస్తున్నాయి. ఇందులోని ఋఙ్మంత్రాలను వివిధ ప్రయోజనా లకు ఉపయోగించ టము కూడా ఉన్నది. జ్ఞాతాజ్ఞాత శత్రువులను నాశనం చేయటానికి మాత్రమే కాక, సర్వరోగ నివారిణిగా ఈ విద్య ప్రచారంలో ఉన్నది.

తర్వాతి కాలంలో ఈ దేవతను సింహముఖం కల్గిన దానినిగా తంత్ర గ్రంథాలు వర్ణించినవి. సింహీం, సింహముఖీం - అని, సింహవాహన అని కొన్ని చోట్ల కనిపిస్తున్నది. వేదంలో మాత్రం పరకృత్యా నాశని, శత్రు సంహారిణి, రోగనివారిణియైన మహాశక్తిగా అభివర్ణితమైనది. ఈ ఋక్కులలో చివరి భాగంలో కొన్ని అధిక పాఠాలు. 45 మాత్రమే మొదటివని తర్వాతవి కాలాంతరాన చేరినవని కొందరి అభిప్రాయం.

భాగవతంలో కాశీరాజు శ్రీ కృష్ణుని మీద అభిచారిక హోమం చేయించి కృత్యను ప్రయోగింప జేశాడు. అది ద్వారక మీదకు త్రోవ అంతా దహిస్తూ వెళ్ళింది. కృష్ణుడప్పుడు ద్వారకలో లేడు. కాపలాగా ఉన్న సుదర్శన చక్రం ఆకృత్యను దహించి, అంతటితో ఊరుకోక కాశీకి వెళ్ళి పట్టణాన్ని దగ్ధం చేసింది. 12 సంవత్సరాలు వారణాసి తగలబడుతూనేఉంది. తాత్కాలికంగా విశ్వనాథుడు మందర పర్వతం మీద తలదాచుకున్నాడట! కృత్యను దహించినందువల్ల కావచ్చు - ఒక ప్రత్యంగిరా మంత్రం - సుదర్శనాస్త్ర మంత్ర సంపుటితమైనది మంత్ర శాస్త్రంలో ఉన్నది.

కన్నడ భారతంలో ఒక అద్భుతకథ ఉన్నది. పాండవులు వనవాసం చేస్తూ ఉండగా దుర్యోధనుడు కనకస్వామి అనే మాంత్రికుని పిలిపించి అభిచారిక హోమం చేయించాడు. ఆ మంత్రవేత్త ఒక కృత్యను పుట్టించి పాండవులను చంపమని పంపించాడు. ఆ కృత్య వాళ్ళ దగ్గరకు వెళ్ళేటప్పటికి యక్ష ప్రశ్నల ఘట్టం జరుగుతున్నది. భీమార్జున నకుల సహదేవులు స్పృహ దప్పి ఉన్నారు. ధర్మరాజు యక్షుని ప్రశ్నలకు సమాధానం చెపుతున్నాడు. ఈ కృత్య పాండవులను చంపబోయింది. ఆ యక్షుడు (ధర్మదేవత) అడిగాడు - కృత్యా! ఎవరునీవు?

కృత్య : నేను అభిచారిక హోమకుండంలో మంత్ర ప్రేరణ వల్ల ఉదయించాను.

యక్షుడు : నిన్నెవరు పంపారు? ఎందుకు?

కృత్య : కనకస్వామి అనే మాంత్రికుడు పాండవులను చంపమని ఆజ్ఞాపించాడు.



యక్షుడు :వీళ్ళిప్పుడు నా వలయంలో ఉన్నారు. వీళ్ళను ఏమి చెయ్యాలనేది నా నిర్ణయం. నా దగ్గర ఉన్న వీళ్ళను నీవు చంపటానికి అనుమతించను వెళ్ళిపో!

కృత్య : నేను మీ తేజోవలయంలోకి ప్రవేశించలేకున్నాను. పాండవులను ఏమీ చేయలేనని తెలుసుకున్నాను. కానీ నేను చంపటానికి పుట్టాను. అది తప్పదు. ఎవరినైనా చంపాలి.

యక్షుడు : అయితే నిన్ను పంపిన వాణ్ణి చంపు - వెళ్ళిపో.

కృత్యవెళ్ళి కనకస్వామిని చంపింది. ఇటువంటి త్రిప్పికొట్టే విద్య - ప్రత్యంగిర. క్రోధ భయంకరమూర్తి. దీనిని ఉపాసించేవాడు తీవ్రశక్తి గలవాడై ఉంటాడు. అందుకే తెలుగునాట ప్రత్యంగిర చేసేవాని పంచన ఉండవద్దన్న మాట పుట్టింది. (దీనివివరణ సహస్రనామావళి చివర ఇవ్వబడింది.)

ఈ గ్రంథంలో ప్రత్యంగిరా సాధనలో భాగంగా, అధర్వణబుక్కులు, వాటి తాత్పర్యము ఇవ్వబడినది. తంత్ర గ్రంథాలలోని కవచము, స్తుతులు, అష్టోత్తరశత నామావళి ఇవ్వబడినది.

ఇటీవల దక్షిణ దేశంలో ఒక గొప్ప నాయకురాలు ప్రత్యంగిరా యజ్ఞం చేయించటంవల్ల ఎన్నికలలో శత్రువులను ఓడించి అధికారంలోని వచ్చిందని ప్రచారంలోఉంది. కారణం ఏదైనా ఇప్పుడు తమిళనాడులో ప్రత్యంగిర - ఆలయాలు, పూజలు, యజ్ఞాలు ఎక్కువైనవి. మా కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠంలోను, విశాఖపట్టణ లలితా పీఠంలోను ప్రత్యంగిరా ప్రతిష్ఠలు జరిగినవి. ప్రజలు - ఈ దేవతా పూజలలో, హోమాలలో విరివిగా పాల్గొంటున్నారు. గుంటూరులోని మా స్వయం సిద్ధ కాళీ పీఠంలో దుష్ట గ్రహ, పిశాచ, రోగ బాధా నివారణకు ప్రత్యంగిరా హోమ ప్రయోగం విజయ వంతంగా నిర్వహించబడుతున్నది.


భక్తులైన సాధకులు ప్రత్యంగిరా సాధన చేసి ఉపయోగము పొందుదురుగాక!


(కుర్తాళం శంకరాచార్యులు, జగద్గురు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి వారు ప్రత్యంగిరా సాధన అనే పుస్తకానికి వ్రాసిన పీఠిక ఇది కృతజ్ఞతలతో ఇవ్వబడుతోంది - పబ్లిషర్)



1. ఉపాసనాప్రకరణం

శ్రీ ప్రతంగిరా ఉపాసన





ప్రత్యంగిరా పూజా యంత్రము

షం పం యం
హుం
ధీ మ హి
త న్నో
ఓంసోఽ హం
లంపంరం
యంహం
హం సం
ఓంహ్రీంక్రోం
చ యై హ్వా జ
వషట్
లా జ్వా
రం లం శం

శ్రీ పత్యంగిరా ఉపాసన

1. పంచవింశత్యక్షరి ప్రత్యంగిరా : (25 అక్షరాలు)

వినియోగః :

అస్యశ్రీ ప్రత్యంగిరామహా మంత్రస్య, మహా భైరవ ఋషిః, అనుష్టుప్ ఛందః; శ్రీ ప్రత్యంగిరా దేవతా; ఏంబీజం; హ్రీం శక్తిః; స్వాహా కీలకం; సర్వ కామ్యసిద్ధ్యర్థే జపే వినయోగః

లఘున్యాసః :

భైరవ ఋషయే నమః - శిరసి
అనుష్టుప్ ఛందసే నమః - ముఖే
ప్రత్యంగిరా దేవతాయై నమః - హృది
హ్రీం బీజాయ నమః - గుహ్యే
శ్రీం శక్తయే నమః - పాదయోః
స్వాహా కీలకాయ నమః - నాభౌ
ఐం నమః - నాభ్యాది పాదాంతం
హ్రీం నమః - కంఠాది నాభ్యాంతం
శ్రీం నమః - మూర్ధాది కంఠాంతం
ఐం నమః - వామపాణితలే
హ్రీం నమః - దక్షిణ పాణితలే
శ్రీం నమః - ఉభయోః

కరన్యాసః :

ఓం ఐం అంగుష్ఠాభ్యాం నమః
ఓం హ్రీం తర్జనీభ్యాం నమః
ఓం శ్రీం మధ్యమాభ్యాం నమః
మమ రక్ష రక్ష కనిష్ఠి కాభ్యాం నమః
మమ శత్రూన్ భక్ష భక్ష ఓం స్వాహా కరతలకర పృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః :

ఓం ఐం హృదయాయ నమః
ఓం హ్రీం శిరసే స్వాహా
ఓం శ్రీం శిఖాయై వషట్
ప్రత్యంగిరే కవచాయ హుం
మమ రక్ష రక్ష నేత్రత్రయాయ వౌషట్

మమ శత్రూన్ భక్ష భక్ష ఓం స్వాహా అస్త్రాయ ఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానం :

ఆశాంబరా ముక్తకచా ఘనచ్ఛవి ర్ధ్యేయా స చర్మాసి కరాహి భూషణా ।
దంష్ట్రోగ్ర వక్త్రా గ్రసితాహితా త్వయా ప్రత్యంగిరా శంకర తేజసేరితా ॥

మంత్రం :

ఓం ఐం హ్రీం శ్రీం ప్రత్యంగిరే మమ రక్ష రక్ష మమ శత్రూన్ భక్ష-భక్ష ఓం స్వాహా.

2. ప్రత్యంగిర సాధన (ఉపాసన) విధానం - ఫలం

1. ప్రతి నిత్యం ప్రత్యంగిరా మంత్రం జపిస్తూ, దేవిని అర్చించే వారి శత్రువులు క్రమంగా అంతరించిపోయి, అతడిపై చేయబడ్డ ప్రయోగాలు తొలగిపోతాయి.

2. కలశస్థాపన చేసి కలశం ఎదురుగా బియ్యపు రాశి మీద ప్రత్యంగిరా యంత్రాన్నినిలిపి ప్రాణప్రతిష్ఠ చేసి ఆవరణ పూజచేసి సహస్రనామావళితో అర్చించి, లక్షా25వేలు మూలమంత్రం (నారాయణీ ప్రత్యంగిర, పంచవింశత్యక్షరి ప్రత్యంగిర లేదా మరేదైనా ప్రత్యంగిరామంత్రం) జపించి, షట్పాత్రం చేసిన వైదికాగ్ని లేదా, పంచమానస పూజలు చేసిన తాంత్రికాగ్నిలో తెల్లజిల్లేడు సమిధలు, మిరియాలు, గేదె (బర్రె) నెయ్యి, నువ్వులతో హోమం చేస్తే అన్యతాంత్రికులు చేసిన ఏ ప్రయోగమైనా ఎటువంటి దుష్ట గ్రహాలైనా నశించి పోతాయి.

3. గొంతులోతు నీళ్ళలో దక్షిణా ముఖంగా రాత్రిపూట నిలబడి శత్రువు గోత్ర నామాలు సంపుటీకరించి 13 వందలు జపిస్తే, శత్రువు 7 రోజులు తీవ్ర జ్వరానికి లోనై నశిస్తాడు.

4. అమావాస్య ఆదివారం బ్రహ్మ దండి చెట్టుకు ప్రాణప్రతిష్ఠచేసి, శత్రువు వాడే బట్టను దానికి చుట్టి పూజించి, మూలమంత్రాన్ని శత్రువు గోత్రనామాలతో మూడువేలసార్లు జపించి, ఆ చెట్టును బాగా మెలి పెట్టి, దానిమీద బరువైన రాయి పెడితే, శత్రువు అర్థంకాని, తిరుగు లేని రోగానికి లోనై మళ్ళీ అమావాస్య వరకు మరణిస్తాడు. (బరువుగా పెట్టినరాయి తీసి వేయకపోతే)

5. బ్రహ్మదండివిత్తులు, శ్మశానంబూడిద, పాముచిషం కలిపి ప్రత్యంగిరా మంత్రం 10,000 జపించి, మంత్రించి ఎవడి తలపై వేస్తే వాడు 3 దినాలలో మరణిస్తాడు.

6. స్నానం చేసిన తరువాత తడి బట్టలతో 10 రోజులలో 1 లక్షా 25 వేలు జపం పూర్తి చేసి తాంత్రికాగ్నిలో ఆవనూనెలో ముంచిన చంద్ర సమిధలు 10% హవనం చేస్తే, అసంఖ్యాకంగా ఉన్న శత్రువులు, వారి సైన్యాలు వారు చేసే భయంకరమైన తాంత్రిక ప్రయోగాలు అన్నీ నశిస్తాయి.

7. ఎటువంటి కోరికలు లేక నియమంగా రోజూ ప్రత్యంగిర జపించే సాధకుడికి సహజంగానే అన్ని జీవితావసరాలు సమకూడి అతడి శత్రువులు సహజంగానే అంతమౌతారు.

3. ప్రాణ ప్రతిష్ఠ

ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం లం క్షం హ సౌం హంస; శ్రీప్రత్యంగిరాయాః (కృత్యాయాః) ప్రాణా ఇహప్రాణాః ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం క్షం హసౌం శ్రీ ప్రత్యంగిరాయాః (కృత్యాయాః) జీవ ఇహ స్థితః । ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం హంసః శ్రీ పత్యంగిరాయాః (కృత్యాయాః) సర్వేంద్రియాణి ఇహస్థితాని ఓం ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం శ్రీ ప్రత్యంగిరాయాః (కృత్యాయాః) సం హం లం క్షం హసౌం హంసః శ్రీ ప్రత్యంగిరాయాః (కృత్యాయాః) వాంగ్మన స్త్వక్ చక్షుః శ్రోత్ర ఘ్రాణాః ఇహాగచ్ఛ సుఖం చిరం తిష్ఠంతు స్వాహా ॥

4. మాతృకా న్యాసః :

వినియోగః :

ఓం అస్యశ్రీ అంతర్మాతృకాన్యాసస్య బ్రహ్మ ఋషిః గాయత్రీ ఛందః . శ్రీ మాతృకా సరస్వతీ దేవతా, హలో బీజాని, స్వరాః శక్తయః, అవ్యక్తం కీలకం, శ్రీ ప్రత్యంగిరాత్వేన న్యాసే వినియోగః

ఋషిన్యాసః :

బ్రహ్మ ఋషయే నమః శిరసి
గాయత్రీ ఛందసే నమః – ముఖే

శ్రీ అంతర్మాతృకా దేవతాయై నమః - హృదయే
హలో బీజేభ్యో నమః - గుహ్యే
స్వరాః శక్తిభ్యో నమః - పాదయోః
అవ్యక్తం కీలకాయ నమః - నాభౌ
శ్రీ ప్రత్యంగిరాత్వేన న్యాసే వినియోగః - సర్వాంగేషు

కరన్యాసః :

ఓం ఐం హ్రీం శ్రీం అం కం ఖం గం ఘం ఙం ఆం-అంగుష్ఠాభ్యాంనమః
ఓం ఐం హ్రీం శ్రీం ఇం చం ఛం జం ఝం ఞం ఈం-తర్జనీభ్యాంనమః
ఓం ఐం హ్రీం శ్రీం ఉం టం ఠం డం ఢం ణం ఊం-మధ్యమాభ్యాంనమః
ఓం ఐం హ్రీం శ్రీం ఏం తం థం దం ధం నం ఐం-అనామికాభ్యాంనమః
ఓం ఐం హ్రీం శ్రీం ఐం పం ఫం బం భం మం ఔం-కనిష్ఠికాభ్యాంనమః
ఓం ఐం హ్రీం శ్రీం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః - కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః :

ఓం ఐం హ్రీం శ్రీం అం కం ఖం గం ఘం ఙం ఆం - హృదయాయనమః
ఓం ఐం హ్రీం శ్రీం ఇం చం ఛం జం ఝం ఞం ఈం - శిరసే స్వాహా
ఓం ఐం హ్రీం శ్రీం ఉం టం ఠం డం ఢం ణం ఊ - శిఖాయై వషట్
ఓం ఐం హ్రీం శ్రీం ఏం తం థం దం ధం నం ఐం - కవచాయ హుం
ఓం ఐం హ్రీం శ్రీం ఐం పం ఫం బం భం మం ఔం - నేత్రత్రయాయ వౌషట్
ఓం ఐం హ్రీం శ్రీం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః - అస్త్రాయఫట్

మహాన్యాసః :

అం నమః, ఆం నమః, ఇం నమః, ఈం నమః, ఉం నమః, ఊం నమః ఎం నమః, ఏం నమః, ఐం నమః, ఓం నమః, ఓం నమః, ఔం నమః, అం నమః, అః నమః - కంఠే షోడశ దళే.

కం నమః, ఖం నమః, గం నమః, ఘం నమః, ఙం నమః, చం నమఃఛం నమ, జం నమః, ఝం నమః, ఞం నమః, టం నమః, ఠం నమః, - అనాహతే (హృదయే) ద్వాదశ దళే.

డం నమః, ణం నమః, తం నమః, దం నమః, ధం నమః, నం నమఃపం నమ, ఫం నమః - నాభౌ దశదళే.

బం నమః, భం నమః, మం నమః, యం నమః, రం నమః, లం నమఃలింగమూలే షట్ దళే.

వం నమః, శం నమః, షం నమః, సం నమః - మూలాధారే చతుర్దళే.

హం నమః, ళం నమః - భ్రూమధ్యే ద్విదళే

క్షం నమః - సహస్రారే సహస్రదళే

ఓం ఐం హ్రీం శ్రీం అం నమః - శిరసి
ఓం ఐం హ్రీం శ్రీం ఆం నమః - ముఖ వృత్తే
ఓం ఐం హ్రీం శ్రీం ఇం నమః - దక్ష నేత్రే
ఓం ఐం హ్రీం శ్రీం ఈం నమః - వామనేత్రే
ఓం ఐం హ్రీం శ్రీం ఉం నమః - దక్ష కర్ణే
ఓం ఐం హ్రీం శ్రీం ఊం నమః - వామ కేర్ణే
ఓం ఐం హ్రీం శ్రీం ఋం నమః - దక్ష నాసే
ఓం ఐం హ్రీం శ్రీం ౠం నమః - వామ నాసే
ఓం ఐం హ్రీం శ్రీం ఌం నమః - దక్ష గండే
ఓం ఐం హ్రీం శ్రీం ౡం నమః - వామగండే
ఓం ఐం హ్రీం శ్రీం ఏం నమః - ఊర్ధ్వోష్ఠే
ఓం ఐం హ్రీం శ్రీం ఐం నమః - అధరోష్ఠే
ఓం ఐం హ్రీం శ్రీం ఓం నమః - ఊర్ధ్వదంతపంక్తౌ
ఓం ఐం హ్రీం శ్రీం ఔం నమః - అథోదంత పంక్తౌ
ఓం ఐం హ్రీం శ్రీం అం నమః - మూర్ధ్ని
ఓం ఐం హ్రీం శ్రీం ఆం నమః - అస్నీ
ఓం ఐం హ్రీం శ్రీం కం నమః - దక్షబాహు మూలే
ఓం ఐం హ్రీం శ్రీం ఖం నమః - కూర్పరే
ఓం ఐం హ్రీం శ్రీం గం నమః - మణి బంధే
ఓం ఐం హ్రీం శ్రీం ఘం నమః - దక్ష హస్తాంగుళిమూలే
ఓం ఐం హ్రీం శ్రీం జం నమః - దక్ష హస్తాంగుల్యగ్రే
ఓం ఐం హ్రీం శ్రీం చం నమః - వామబాహుమూలే
ఓం ఐం హ్రీం శ్రీం ఞం నమః - వామ హస్తాంగుళ్యగ్రే
ఓం ఐం హ్రీం శ్రీం టం నమః - దక్ష బాహు మూలే
ఓం ఐం హ్రీం శ్రీం ఠం నమః - జానుని
ఓం ఐం హ్రీం శ్రీం డం నమః - గుల్ఫే

ఓం ఐం హ్రీం శ్రీం ఢం నమః - దక్షపాదాంగులిమూలే
ఓం ఐం హ్రీం శ్రీం ణం నమః - దక్షపాదాంగుళ్యగ్రే
ఓం ఐం హ్రీం శ్రీం తం నమః - వామ పాదమూలే
ఓం ఐం హ్రీం శ్రీం దం నమః - జానుని
ఓం ఐం హ్రీం శ్రీం ధం నమః - గుల్ఫే
ఓం ఐం హ్రీం శ్రీం నం నమః - వామ పదాంగులి మూలే
ఓం ఐం హ్రీం శ్రీం పం నమః - వామ పదాంగుళ్యగ్రే
ఓం ఐం హ్రీం శ్రీం ఫం నమః - దక్షపార్శ్వే
ఓం ఐం హ్రీం శ్రీం బం నమః - వామపార్శ్వే
ఓం ఐం హ్రీం శ్రీం భం నమః - పృష్ఠే
ఓం ఐం హ్రీం శ్రీం మం నమః - నాభౌ
ఓం ఐం హ్రీం శ్రీం యం నమః - ఉదరే
ఓం ఐం హ్రీం శ్రీం రం త్వగాత్మనే నమః - వామాంసే
ఓం ఐం హ్రీం శ్రీం లం అసృగాత్మనే నమః - దక్షాంసే
ఓం ఐం హ్రీం శ్రీం వం మాంసాత్మనే నమః - హృదయాది దక్షకరాంతం
ఓం ఐం హ్రీం శ్రీం అస్థ్యాత్మనే నమః - హృదయాది వామకరాంతం
ఓం ఐం హ్రీం శ్రీం మజ్జాత్మనే నమః - హృదయాది దక్ష పాదాంతం
ఓం ఐం హ్రీం శ్రీం శుక్లాత్మనే నమః - హృదయాది వామ పాదాంతం
ఓం ఐం హ్రీం శ్రీం ప్రాణాత్మనే నమః - పాదాది హృదయాంతం
ఓం ఐం హ్రీం శ్రీం ళం జీవాత్మనే నమః - హృదయాది మూర్ధాంతం
ఓం ఐం హ్రీక్షం పరమాత్మనే నమః - మూర్ధాది హృదయాంతం

ధ్యానం :

పంచాశద్వర్ణ రూపాంచ కపర్దేశశిభూషణాం
శుద్ధ స్ఫటిక సంకాశాం శుద్ధక్షౌమ విరాజితాం ।
ముక్తారత్న స్ఫురద్భూషాం జపమాలాం కమండలం
పుస్తకం వరదానంచ బిభ్రతీం పరమేశ్వరీమ్ ॥

విద్యాన్యాసం :

ఐం నమః దక్షమణిబంధే, హ్రీం నమః దక్షతలే, శ్రీం నమః దక్ష కరే, ఐం నమః దక్ష కక్ష్యే, హ్రీం నమః దక్ష కూర్పరే, శ్రీం నమః దక్ష పాణౌ, ఐం నమః వామకక్ష్యే, హ్రీం నమః వామ కూర్పరే, శ్రీం నమః

వామపాణౌ, ఐం నమః దక్షపాదకక్ష్యే, హ్రీంనమః జానుని, శ్రీం నమః పాదాగ్రే, ఐం నమః వామపాద కక్ష్యే, హ్రీం నమః జానుని, శ్రీం నమః పాదాగ్రే, ఐం నమః లింగే, హ్రీం నమః హృది, శ్రీం నమః పాదాంతే ॥

నవయోని న్యాసం :

ఐం నమః దక్ష కర్ణే, హ్రీం నమః వామ కర్ణే, శ్రీం నమః చిబుకే, ఐం నమః దక్ష శంఖే, హ్రీం నమః వామ శంఖే, శ్రీం నమః ముఖే, ఐం నమః దక్ష నేత్రే, హ్రీం నమః వామనేత్రే, శ్రీం నమః కుక్షౌ, ఐం నమః దక్షజానుని, హ్రీం నమః వామజానుని శ్రీం నమః జననేంద్రే, శ్రీం నమః నాభౌ, ఐం నమః దక్ష పాదే, హ్రీం నమః వామపాదే, శ్రీం నమః హృది, ఐం నమః దక్ష జానుని, హ్రీం నమః వామ జానుని, శ్రీం నమః కంఠే ॥

పీఠన్యాసం :

మూలాధారే ఆధార శక్తయే నమః, ప్రకృత్యైనమః, కమఠాయనమ, శేషాయ నమః, పృధివ్యై నమః, సుధాంబుధయేనమః, మణిద్వీపాయైనమ, చింతామణి గృహాయ నమః, రత్న వేదికాయైనమః, మణిపీఠాయైనమః

దిక్షు నానాముని గణేభ్యోనమః, సమస్త దేవేభ్యోనమః, పద్మాయ నమః, ప్రకృతి మయ పత్రేభ్యోనమః, వికృతిమయ కేసరేభ్యోనమః, పంచాశత్ బీజభూషిత కర్ణికాయైనమ, హంసౌం సదాశివ మహా ప్రేతాసనాయై నమ, బ్రహ్మ విష్ణు రుద్రేశ్వర సదాశివ మహాప్రేత మహా పద్మాసనాయనమః పరమశివ పర్యంకాయ నమః.

ధ్యానం :

ఊర్ధ్వం కపాలం డమరుం త్రిశూలం సంబిభ్రతీ బద్ధ కళావతంసం ।
పింగోర్ధ్వ కౌశీ సితభీమదంష్ట్రా భూయా ద్విభూత్యై మమభద్రకాళీ ॥

పంచ మానసోపచార పూజా :

లం - పృథ్వీతత్వ ప్రత్యంగిరాయై నమః గంధం పరికల్పయామి
హం - ఆకాశతత్వ ప్రత్యంగిరాయై నమః పుష్పం పరికల్పయామి
యం - వాయుతత్వ ప్రత్యంగిరాయై నమః ధూపం పరికల్పయామి
రం - వహ్నితత్త్వ ప్రత్యంగిరాయై నమః దీపం పరికల్పయామి
వం - అమృతత్త్వ ప్రత్యంగిరాయై నమః నైవేద్యం పరికల్పయామి

సం-సర్వ తత్త్వ ప్రత్యంగిరాయై నమః సర్వోపచారాన్ పరికల్పయామి

మంత్రం :

ఓం ఆం హ్రీం రం ఖేం వం యం హుం ఖట్ ఫట్

సం శం ప్రత్యంగిరా సుబ్రహ్మణ్యాస్త్ర దేవాయ నమః

శం సం ఫట్ ఖట్ హుం క్ష్మ్రం వం ఖేం కం హ్రీం ఆం ఓం ॥

(ఇది మహోగ్రమైన ప్రత్యంగిరా సుబ్రహ్మణ్యాస్త్ర మంత్రం గుండెధైర్యం గల సాధకులే ఈ సాధన చేయాలి.)

5. యంత్రపూజా

ప్రత్యంగిరా పూజా యంత్రము

ఆవరణార్చన :

ప్రాచ్యాం దిశీంద్రో దేవతా ! ఐరావతారూఢో హేమవర్ణో వజ్ర హస్తః ఇంద్ర। ఇంద్ర శ్రీ పాదుకాం పూజయామి, తర్పయామి నమః

ఆగ్నేయ్యాం దిశ్యగ్నిర్దేవతా। మేషారూఢోరక్తవర్ణో జ్వాలాహస్తోఽగ్ని। అగ్ని శ్రీ పాదుకాం పూజయామి, తర్పయామినమః

యామ్యాందిశి యమో దేవతా। మహిషారూఢః కృష్ణవర్ణో దండహస్తో యమః యమశ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

నైర్మత్యాందిశి నిర్మతిర్దేవతా। నరారూఢో నీలవర్ణః ఖడ్గహస్తో నిర్మతిః । నిర్మతి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

వారుణ్యాం దిశి వరుణో దేవతా । మకరారూఢః శ్వేత వర్ణః పాశహస్తో వరుణః వరుణశ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

వాయవ్యాం దిశి వాయుర్దేవతా । మృగారూఢో ధూమ్రవర్ణో ధ్వజహస్తో వాయుః । వాయు శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

కౌబేర్యాం దిశి కుబేరో దేవతా। అశ్వారూఢః పీత వర్ణో గదాంకుశ హస్తః కుబేరః । కుబేర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

ఈశాన్యాం దిశి ఈశానో దేవతా। వృషారూఢః స్ఫటికవర్ణస్త్రిశూల హస్తః। ఈశాన శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

ఊర్ధ్వాయాం దిశి బ్రహ్మ దేవతా । హంసారూఢః రక్తవర్ణః కమండలు హస్తో బ్రహ్మః । ఇంద్ర ఈశాన్యయోర్మధ్యే బ్రహ్మశ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః ।

అథస్తాదిశి వాసుకిర్దేవతా । కూర్మారూఢో నీలవర్ణః పద్మహస్తో వాసుకి। వరుణ నిర్మతయోర్మధ్యే అనంత శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

అవాంతరస్యాం దిశివిష్ణుర్దేవతా గరుడారూఢః శ్యామవర్ణ శ్చక్రహస్తః । బిందౌ నారాయణః శ్రీపాదుకాం పూజయామి తర్పయామి నమః

త్రివృత్తి :

కౌళానంద నాథ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
పరమగురు సచ్చిదానందస్వామి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
పరమాచార్య శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
పరమేష్ఠి గురు శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
దివ్యౌఘ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
సిద్ధౌఘ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

మానవౌఘ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
స్వగురు శ్రీ నిఖిలేశ్వర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

అష్టదళేషు : (తూర్పు నుండి)

అం అసింతాంగ భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । ఆం బ్రాహ్మీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః। ఇం రురు భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । ఈం మహేశ్వరి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః। ఉం చండ భైరవ శ్రీపాదుకాం పూజయామి తర్పయామి నమః । ఊం కౌమారీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఋం క్రోధ భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । ౠం వైష్ణవి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఌం ఉన్మత్త భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః। ౡంవారాహీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః ఏం కపాలి భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఐం మాహేంద్రీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః । ఓం భీషణ భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । ఓం చాముండా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః । అం సంహార భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమ। అః నారసింహ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమ।

గ్రంథిస్థానేషు (పశ్చిమం నుండి) :

కామరూప పీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
మలయ గిర పీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
లోలగిరి పీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
కాలాంతర పీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
చోహార పీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
జాలంధరపీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఉడ్డియాన పీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
దేవకూటపీఠ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

వృత్త మండలే (పశ్చిమ నుండి - పైన క్రింద కూడా) :

హేతుక భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
భేతాళ భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
త్రిపురాంతక భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః



అగ్నిజిహ్వా భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
కాలాంతక భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
కపాలి భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఏకపాద భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
భీమరూప భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఊర్ధ్వం - మలయ భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
అథః - హాటకేశ్వర భైరవ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

అష్టయోనిషు :

ఓం ఐం హ్రీం శ్రీం స్తంభినీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః
ఓం ఐం హ్రీం శ్రీం క్షోభిణీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః
ఓం ఐం హ్రీం శ్రీం ద్రావిణీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః
ఓం ఐం హ్రీం శ్రీం భ్రామిణీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః
ఓం ఐం హ్రీం శ్రీం రౌద్రిణీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః
ఓం ఐం హ్రీం శ్రీం సంహారిణి శ్రీపాదుకాం పూజయామి తర్పయామినమః
ఆగ్నేయే ఓం ఐం హ్రీం శ్రీం హృదయ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
ఈశాన్యే ఓం ఐం హ్రీం శ్రీం శిరః శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
నైరృత్యాం ఓం ఐం హ్రీం శ్రీం శిఖా శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః
వాయవ్యే ఓంఐం హ్రీం శ్రీం కవచ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
మధ్యే ఓం ఐం హ్రీం శ్రీం నేత్ర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః
దిక్షు ఓం ఐం హ్రీం శ్రీం అస్త్ర శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

త్రికోణే :

ఆగ్నేయే ఓం ఐం హ్రీం శ్రీం కాళీ శ్రీపాదుకాం పూజయామి తర్పయామి నమః
ఈశాన్యే ఓం ఐం హ్రీం శ్రీం భద్రకాళీ శ్రీ పాదుకాంపూజయామి తర్పయామి నమః
పశ్చిమే ఓం ఐం హ్రీం శ్రీం నిత్యాకాళీ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః

బిందౌ :

'ఓం ఐం హ్రీం శ్రీం ప్రత్యంగిరే మమ రక్ష-రక్ష మమ శత్రూన్ భక్ష భక్ష ఓం స్వాహా ।"

శ్రీ భైరవ సహితాం శ్రీమత్ శ్రీ పత్యంగిరా పరావామపాదుకాం పూజయామి తర్పయామి నమః

చతురస్రే :

పశ్చిమే - బాం బటుకం పూజయామి నమః
ఉత్తరే - యాం యోగినీభ్యో నమః

పూర్వే - క్షాం క్షేత్ర పాలాయ నమః
దక్షిణే - గం గణపతయే నమః
వాయవ్యే - వసుభ్యో నమః
ఈశాన్యే - ద్వాదశాదిత్యేభ్యో నమః
అగ్నేయే - ఏకాదశ రుద్రేభ్యో నమః
నైరృత్యాం - సర్వేభ్యో భూతేభ్యో నమః

దేవీ సమీపంలో - దక్షహస్తే అస్థి శ్రీ పాదుకాం పూజయామి తర్పయామినమః, చర్మ శ్రీ పాదుకాం పూజయామి తర్పయామి నమః, బిందౌ-మూల మంత్రంతో పూజించి, తర్పణమాచరించి, తాంత్రిక ముద్రలు ప్రదర్శించి మూడు దోసిళ్ళ (అంజలి) పూలతో అర్చించాలి.

6. హోమం - బలి సమర్పణ

తాంత్రికాగ్నిని ప్రజ్వలించి, అందులో ప్రత్యంగిరా యంత్రాన్ని భావించి, పంచోపచారాలు చేసి, ఆహుతులు ఇవ్వండి.

స్వాహాంతంతో ఇవ్వబడ్డ మూడు హుమమత్ ప్రత్యంగిరా ఖడ్గమాలలు హవనం చేయవచ్చు.

బలి :

ఈశాన్యంలో కుంకుమతో మండలం నిర్మించి "బాం బటుకాయ నమః ఏహ్యేహి దేవీపుత్ర బటుకనాథ కపిలజటాభార భాస్వర త్రినేత్ర జ్వాలాముఖ సర్వవిఘ్నాన్ నాశయ నాశయ, సర్వోపచార సహితం బలిం గృహ్ణ గృహ్ణ స్వాహా".

ఆగ్నేయే - యోగినీభ్యోనమః :

ఊర్ధ్వం బ్రహ్మాండతోవా దివిగగనతలే భూతలే నిష్కలేవా
పాతాళే వాతలేవా పవన సలిలయో యత్ర కుత్రస్థితోవా ॥
క్షేత్రపీఠోపపీఠాధిషుచ కృతపదా ధూపదీపాదికేన
ప్రీతా దేవ్యః సదా నః శుభ బలివిధినా పాతు వీరేంద్ర వంద్యా ॥
యాం యోగినీభ్యోనమః స్వాహా॥ సర్వయోగినీ హ్రీంఫట్స్వాహా-
ఇతి యోగినీబలి

నైర్భత్యాం :

క్షాం క్షీం క్షూం క్షైం క్షౌం క్షః క్షేత్రపాల అతిబలి సహితం బలిం గృహ్ణ గృహ్ణ స్వాహా

వాయువ్యే :

గాంగీంగూం గణపతయే వరవరద సర్వజనంమే వశమానయ బలిం గృహ్ణగృహ్ణ స్వాహా ఇతిబలిం సమర్ప్య-ఛాగాది బలిమపిదత్వా గురుదేవ్యౌ ధ్యాయన్, యథాశక్తి జపం కృత్వా

గుహ్యాతిగుహ్యాం గోప్త్రీ త్వం గృహాణాస్మత్కృతం జపం ।
సిద్ధిర్భవతు మేదేవి శ్రీమత్ప్రత్యంగిరే శివే ॥

ఇతి తేజోమయం జపఫలం దేవీ వామహస్తే సమర్ప్య కవచ - సహస్ర నామం పఠిత్వా సాష్టాంగం ప్రణిపత్య ప్రదక్షిణీ కృత్య, శాంతిం పఠిత్వా "ఈశాన్యే నిర్మాల్యేన నిర్మాల్య వాసిన్యై నమః" ఇతి సంపూజ్య జాగ్రత్ స్వప్నసుషుప్త్యవస్థాసు మనసావాచా పద్భ్యాం ఉదరేణ శిశ్నా ప్రాణ దేహ ధర్మాది కారణతో యుక్తం, యత్ ప్రకృతం తత్సర్వం మదీయం శ్రీ ప్రత్యంగిరా చరణే సమర్పణమస్తు ఓం తత్ సత్.

7. ప్రత్యంగిరా స్తోత్రం

వినియోగః :

ఓం అస్య శ్రీ ప్రత్యంగిరా స్తోత్ర మంత్రస్య మహాదేవ ఋషిః, అనుష్టుప్ ఛంద, ప్రత్యంగిరా దేవతా, హ్రీం బీజం, స్వాహా శక్తిః, హ్స్రేం కీలకం, అభీష్ట సిద్ధర్థ్యే వినియోగః

శ్రీ భైరవ ఉవాచ :

దేవీ ప్రత్యంగిరా విద్యా దుష్టగ్రహ వినాశినీ
మర్దినీ సర్వ దుష్టానాం సర్వపాప ప్రవిమోచినీ ॥

స్త్రీ బాల ప్రభృతీనాంచ జనానాం హితకామ్యయా
సౌభాగ్య జననీ దేవీ బల పుష్టికరీ తథా ॥

చతుష్పదేషు గోష్ఠేషు తథా గోష్ఠవనేషు చ
శ్మశానే దుర్గమే ఘోరే సంగ్రామే శత్రు సంకటే ॥

గుహ్యే ప్యశుచిస్థానేషు సంగ్రామే శత్రుసంకటే
రాజద్వారేచ దుర్భిక్షే మహాభయ ఉపస్థితే ॥

పఠితా స్మారితా దేవీ సర్వసిద్ధికరీస్మృతా
యస్యాత్మస్థా మహావిద్యా ప్రత్యంగిర సుభాషితా ॥

సిద్ధా సుసిద్ధా సానిత్యం విధేయా పరమా స్మృతా
శ్రీమతాఘోరరూపేణ భాషితా ఘోరరూపిణీ ॥

యస్యాంగస్థా మహావిద్యా విచింత్యాధార్యతానరైః
లిఖితాచ కరే కంఠే బాహౌ శిరసి ధారయేత్ ॥

విముచ్యతే మహా ఘోరే మృత్యు రూపే దురాసదే
దుష్ట సర్వ గ్రహాదేవ యక్ష రక్షాదయస్తథా ॥
పీడాం తస్య న కుర్వంతి యే చాన్యే పీడకాః గ్రహాః
మంత్ర బాహ్యాభిచారేణ ప్రవర్తంతే కదాచన ॥
నిత్యంచ ధార్యమాణస్య అమృతత్వంచ కల్పతే
సిద్ధార్థా సిద్ధిదా నిత్యం విద్యేయం పరమా స్మృతా॥
ప్రత్యంగిరాక్షరాప్రోక్తా రిపుం హన్యా న్న సంశయః
మంత్రరాజమిదం దేవి సర్వసిద్ధి కరఃస్మృతః
సర్వ విద్యా హరావిద్యా ప్రత్యంగిరా సామహేశ్వరీ ॥

8. ప్రత్యంగిరా కవచం

వినియోగః :

అస్యశ్రీ ప్రత్యంగిరా కవచమంత్రస్య శిరోఋషిః । విరాట్ ఛందః । పరాశక్తి జగద్ధాత్రీ ప్రత్యంగిరా దేవతా। చతుర్విధ పురుషార్థే వినియోగః ॥

ప్రణవం మే శిరఃపాతు వాగ్భవంచ లలాటకం
హ్రీం పాతు దక్షనేత్రం మే లక్ష్మీ ర్వామం సురేశ్వరీ ॥

ప్రత్యంగిరా దక్షకర్ణం వామే కామేశ్వరీ తథా
లక్ష్మీ ప్రాణం సదా పాతు బంధనం పాతు కేశవః ॥
గౌరీతు రసనాంపాతు కంఠంపాతు మహేశ్వరః
స్కంధ దేశంరతిః పాతు భుజౌతు మకరధ్వజః ॥
శంఖం నిధికరః పాతు వక్షః పద్మనిధి స్తథా
బ్రాహ్మీ మధ్యం సదాపాతు నాభింపాతు మహేశ్వరీ ॥



కౌమారీ పృష్ఠ దేశంతు గుహ్యాం రక్షతు వైష్ణవీ
వారాహీచ కటింపాతు చైంద్రీపాతు పద ద్వయం ॥

భార్యాం రక్షతు చాముండా లక్ష్మీ రక్షతు పుత్రకాన్
ఇంద్రః పూర్వే సదాపాతు ఆగ్నేయ్యాం అగ్ని దేవతా ॥

యామ్యే యమః సదాపాతు నైరృత్యాం నిరృతిస్తథా
పశ్చిమే వరుణః పాతు వాయవ్యాం వాయు దేవతా ॥

సౌమ్యాం సోమః సదాపాతు చైశాన్యే ఈశ్వరో విభుః
ఊర్ధ్వం ప్రజాపతిః పాతు హ్యధశ్చానంత దేవతా ॥

రాజద్వారే శ్మశానేచ అరణ్యే ప్రాంగణే తథా
జలేస్థలే చాంతరిక్షే శత్రూణాం నిపహే తథా ॥

ఏతాభి స్సహితా దేవీ చతుర్భుజా మహేశ్వరీ
ప్రత్యంగిరా మహాశక్తిః సర్వత్ర మాం సదావతు ॥

ఇతి తే కథితం దేవి సారాత్సారం పరాత్పరం
సర్వార్థ సాధనం నామ కవచం పరమాద్భుతం ॥

అస్యాపి పఠనాత్సద్యః కుబేరోపి ధనేశ్వరః
ఇంద్రాద్యాః సకలాదేవాః ధారణాత్పఠనాద్యతః ।



II ప్రయోగ ప్రకరణం

1. ప్రత్యంగిరా ప్రయోగం - A

ఏదైనా నెల అష్టమికి లేదా పుష్యమీ నక్షత్రంలో ఈ సాధన ప్రారంభించాలి. గంగా జలంతో పూజా స్థలాన్నీ శుభ్రం చేయాలి. సాధకుడు శుద్ధుడై ఉత్తర ముఖంగా కూర్చొని ఎదురుగా పీట మీద ఎఱ్ఱని వస్త్రాన్ని కప్పి మధ్యలో రక్తాక్షతల కుప్పపోసి దానిమీద పెద్ద దీపాన్ని నిలిపి అందులో 1. ఆవ నూనె 2. కొబ్బరి నూనె 3. అవిశనూనె 4. వేప నూనె 5. వేరుశనగ నూనె (పల్లినూనె) 6. సూర్యకాంత నూనె (సన్‌ఫ్లవర్) 7. నువ్వుల నూనె 8. ఆముదం కలిపి పోయాలి. అలాగే 8 వత్తులు వేసి వెలిగించాలి. ఈ దీపం అష్టదుర్గా ప్రతీకగా ఉంటుంది. ఇక పీట నాలుగు మూలలో చిన్న చిన్న రక్తాక్షతల కప్పులు పోసి వాటి మీద పచ్చి పోక వక్కలు (బద్దలు కొట్టని గుండ్రటి సుపారీ) నిలపాలి. అవి నలుగురు మహా వీరులకు ప్రతీకలు (వీర, సువీర, అతివీర, మహావీర). వారు సాధనలో సహాయపడతారు. ఇక దీపానికి కుడివైపు (సాధకుడికి ఎడమ) గణపతిని దీపానికి ఎడమవైపు క్షేత్రపాలకుడిని రక్తాక్షతల కుప్పపైన నిలపాలి. అదే పీటమీద సాధకుడికి దీపానికి మధ్య రాగిప్లేటులలో ప్రత్యంగిరా యంత్రాన్ని నిలపాలి. యంత్రాన్ని అష్టోత్తర నామాలు చదువుతూ కుంకుమతో అర్చించాలి. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించాలి.


అతివీర


సువీర


శ్రీ ప్రత్యంగిరా


మహావీర


శ్రీ గణపతి


వీర


మహా భైరవుడు (క్షేత్ర పాలకుడు)

సాధన ప్రయోగం :

ఇక ధూప దీపాలు, కుంకుమ గంధంతో వెలుగుతున్న దీపాన్ని ఈ క్రింద మంత్రాలతో అర్చించాలి.

ఓం నమో భగవతి ప్రత్యంగిరా! దీప జ్యోతి త్రికోణ సంస్థే
అఖండ జ్యోతి, అఖండ త్రింశత్కోటి దేవతా మాలినీ
నిర్మల, అర్ధరాత్రి, నిగమస్తుతే, జ్వాలామాలిని
దీపజ్యోతి, సర్వకార్య సిద్ధిం కురు కురు నమః

కరన్యాసః :

ఓం ఐం శ్రీం హ్రీం అంగుష్ఠాభ్యాం నమః
ఓం ఐం శ్రీం హ్రీం తర్జనీభ్యాసం నమః
ఓం ఐం శ్రీం హ్రీం మధ్యమాభ్యాం నమః
ఓం ఐం శ్రీం హ్రీం అనామికాభ్యాం నమః
ఓం ఐం శ్రీం హ్రీం కనిష్ఠికాభ్యాం నమః
ఓం ఐం శ్రీం హ్రీం కరతలకరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః :

ఓం ఐం శ్రీం హ్రీం హృదయాయ నమః
ఓం ఐం శ్రీం హ్రీం శిరసే స్వాహా
ఓం ఐం శ్రీం హ్రీం శిఖాయై వషట్
ఓం ఐం శ్రీం హ్రీం నేత్రత్రయాయ వౌషట్
ఓం ఐం శ్రీం హ్రీం అస్త్రాయ ఫట్
భూర్భువ స్సువరోమితి దిగ్బంధః

ఈ న్యాసాలు చేసిన తరువాత క్రింది మంత్రం చదువుతూ ఎఱ్ఱగులాబీలతో లేదా గులాబీ రెక్కలతో 21 సార్లు ప్రత్యంగిరా యంత్రాన్ని అర్చించండి.

మంత్రం :

"ఓం నమో ప్రత్యంగిరా సర్వకామనా సిద్ధిం హ్రాం హ్రీం నమః"

ఇక గురు యంత్రాన్ని చిత్రాన్ని అర్చించి, ప్రత్యంగిరా సిద్ధినియాచించి 5మాలలు గురు మంత్ర జపంచేసి, (గురుమంత్రం - ఓం పరమ తత్త్వాయ నిఖిలేశ్వ రాయ గురుభ్యోన్నమః) దీపంలో మీకు ఎదురుగా ఉన్న దీప

శిఖను త్రాటకం చేస్తూ, అన్నీ ఇంద్రియాలు, మనస్సును, బుద్ధిని ఏకాగ్రం చేస్తూ క్రింది మంత్రాన్ని 51 సార్లు ఉచ్చరించండి.

ఓం హ్రీం హ్రూం హ్రః హ్రీం ప్రత్యంగిరాయై నమః కృష్ణవాససే సహస్ర లక్ష కోటి సింహవాసనే ఫ్రేం సహస్రవదనే మహాబలే అష్టాదశ భుజే హ్రః అపరాజితే హ్రైం పరసైన్య కర్మవిధ్వంసినీ హంసః పర మంత్రఛేదినీ సర్వశత్రూచ్చాటినీ సర్వభూతదమనీ ఠః ఠః సర్వదేవాన్ బంధ బంధ హుంఫట్ సర్వ విఘ్నాన్ ఛింది ఛింది సర్వానర్థాన్ నికృంతయ నికృంతయ సర్వదుష్టాన్ భక్షయ భక్షయ ఫ్రేం జ్వాలా జిహ్వే హ్రీం కరాళవక్త్రే హంసః పరయంత్రాణి స్ఫోటయ సర్వశృంఖలాన్ త్రోటయ త్రోటయ అసురముద్రాం ద్రావయ ద్రావయ ఉం రౌద్ర మూర్తయే హ్రీం ప్రత్యంగిరే మహావిద్యా! మమ తంత్రార్థం కురు కురు నమోஉస్తుతే హ్రీం హ్రః హ్రూం హ్రీం ఓం నమః ॥

ఈ సాధన చేసిన తరువాత కూడా శత్రు బాధ తొలగ లేదనుకోండి, లేదా మీ శత్రువు మహాశక్తిమంతుడై పేట్రేగి పోతున్నాడనుకోండి అప్పుడు తరువాత ఇవ్వబడిన కవచాన్ని (త్రైలోక్య విజయ ప్రత్యంగిరా కవచం) జపిస్తూ యజ్ఞ గుండంలో ఆహుతులు ఇవ్వాలి. (ఆహుతులు ఆవనూనెతో ఇవ్వాలి). ఎవరికైనా భూతప్రేత బాధ కలిగినప్పుడు రాగి చెంబులో నీళ్ళు తీసుకొని ఒకసారి ఈ కవచం ఉచ్చరించి వారిమీద నీళ్ళు చిలకరిస్తే వెంటనే ఉపద్రవం శాంతిస్తుంది. ఎవరినైనా వశం చేసుకోదలచుకుంటే ఈ కవచాన్ని 11 సార్లు పారాయణం చేయాలి. ప్రతి పారాయణం తరువాత ఒకసారి ఆవ్యక్తి నామాన్ని ఉచ్చరించాలి. నల్ల నువ్వులతో క్రింది మంత్రాన్ని ఆహుతి ఇవ్వడం వల్లకూడా వశీకరణం సాధ్యం అవుతుంది.

"ఐం క్లీం హసౌం ప్రత్యంగిరా మమ వశ్యం కురు కురు హ్రీం సర్వౌషట్ స్వాహా" ఒకేసారి ఈ వశీకరణం సాధ్యం కాకపోతే 2-3 సార్లు ఈ ప్రయోగం చేయవచ్చును.

ఈ సాధన యొక్క సిద్ధి సంపూర్ణంగా పొందదలిస్తే, రోజూ నియమం ప్రకారం మూల మంత్రం నల్లని హకీక్ మాలతో జపించాలి. ఈ ప్రయోగం కొరకు వాడిన మాల ఇతర ప్రయోగాలలో వాడడానికి వీలులేదు. మూల మంత్రం ఇవ్వబడుతోంది.

"ఓం హ్రీం శ్రీం హస్ఫ్రేం హంసః ప్రత్యంగిరో నమః"

అనేక తాంత్రిక గ్రంథాలలో ఇక్కడ ఇవ్వబడుతున్న "త్రైలోక్య విజయ ప్రత్యంగిరా కవచం" అద్భుతంగా కొనియాడబడింది. నియమంగా ఈ కవచం పారాయణం చేసేవారికి మనో శ్రేష్ఠత సిద్ధిస్తుంది. వ్యక్తిత్వంలో విశిష్టత సిద్ధిస్తుంది. నిరంతరం అద్భుత శక్తి ఒకటి శరీరంలో ప్రవహిస్తుంది.

ఏ సాధకుడైతే ఈ కవచాన్ని వేయి సార్లు జపించి ఒక పురశ్చరణాన్ని పూర్తి చేస్తాడో, అతడికి ప్రత్యంగిర వశమౌతుంది. మనోవాంఛిత ఫలితాన్ని ఇస్తుంది. ఆ తరువాత ఈ కవచాన్ని భోజపత్రంలో వ్రాసి కుడిచేతికి కట్టుకుంటే అతడికి మనోనుకూల ఫలం ప్రాప్తిస్తుంది.

1. గణపతి మంత్రం :

ఓం గం గణపతయే నమః

2. క్షేత్రపాల మహా భైరవ మంత్రం :

ఓం మం మహా భైరవాయ క్షేం క్షేత్ర పాలకాయ నమః

3. వీర మంత్రం :

ఓం వీరాయ మహావీరాయ హుం హ్లాం హస్‌హస్ హ్లాం ఫట్.

2. త్రైలోక్య విజయ ప్రత్యంగిరా కవచము

జయ ధూమ్ర భీమాకారా సహస్ర వదనాశ్రితా ।
జలపింగళ లోలాక్షీ జ్వాలాజిహ్వా చ నిత్యశః ॥
నిష్ఠురానన బంధయేత్ దేవీ తత్క్షణం నాగపాశకైః ।
భ్రుకుటీ భీషణాన్ వాస్యాత ధత్తే పాదప్రహారతః ॥
వామేరీ మర్దనో దండో దక్షిణో వజ్ర భీషణో ।
ప్రేతశిర కరోరుద్ర ధ్యానోద్దామర మారకం ॥
అనంత తక్షకో దేవ్యా కంకణం చ విరాజతే ।
వాసుకీ కంఠహారశ్చ కర్కటీ కటిమేఖలా ॥
శ్లిష్టో పద్మ మహాపద్మౌం పాద్యో కృత నూపురీ ।
రూఢం మాల కరే భూషా గౌణశః కర్మమండలే ॥
గృహా భేత్ర పతేద్ధ్వా జాతా దానవ ఘాతినీ ।
స్వయం సైన్యాభయదా దేవీ పరసైన్య భయంకరీ ॥

నో యక్షై రఖిలై నరాక్షసగణైః నో శాకినీ శతైః ।
నో వా చేటక ఖేటకై ర్నవమహాభూతైః ప్రభూతే రపి ॥
నాపి వ్యంతర ముద్గరే పలగణై ర్నో మంత్రయంత్రైః పరైః ।
దేవిత్వం చరణాగతాం పరిభవః ప్రత్యంగిరే శక్యతే ॥

3. ప్రత్యంగిరాదేవి అష్టోత్తర శతనామావళి

ఓం ప్రత్యంగిరాయై నమః
ఓం ఓంకార రూపిణ్యై నమః
ఓం క్షం హ్రాం బీజప్రేరితాయై నమః
ఓం విశ్వరూపాయై నమః
ఓం విరూపాక్ష ప్రియాయై నమః
ఓం ఋఙ్మంత్ర పారాయణప్రీతాయైనమః
ఓం కపాలమాలాలంకృతాయై నమః
ఓం నాగేంద్ర భూషణాయై నమః
ఓం నాగ యజ్ఞోపవీత ధారిణ్యై నమః
ఓం కుంచిత కేశిన్యై నమః
ఓం కపాల ఖట్వాంగ ధారిణ్యై నమః
ఓం శూలిన్యై నమః
ఓం రక్త నేత్ర జ్వాలిన్యై నమః
ఓం చతుర్భుజాయై నమః
ఓం డమరుక ధారిణ్యై నమః
ఓం జ్వాలా కరాళవదనాయై నమః
ఓం జ్వాలా జిహ్వాయై నమః
ఓం కరాళ దంష్ట్రాయై నమః
ఓం అభిచారిక హోమాగ్ని
సముత్థితాయై నమః
ఓం సింహ ముఖాయై నమః
ఓం మహిషాసుర మర్దిన్యై నమః
ఓం ధూమ్రలోచనాయై నమః
ఓం కృష్ణాంగాయై నమః
ఓం ప్రేతవాహనాయై నమః
ఓం ప్రేతాసనాయై నమః
ఓం ప్రేత భోజిన్యై నమః
ఓం రక్తప్రియాయై నమః
ఓం శాక మాంస ప్రియాయై నమః
ఓం అష్టభైరవ సేవితాయై నమః
ఓం డాకినీ పరిసేవితాయై నమః
ఓం మధుపాన ప్రియాయై నమః
ఓం బలి ప్రియాయై నమః
ఓం సింహవాహనాయై నమః
ఓం సింహ గర్జిన్యై నమః
ఓం పరమంత్ర విదారిణ్యై నమః
ఓం పరయంత్ర వినాశిన్యై నమః
ఓం పరకృత్య విధ్వంసిన్యై నమః
ఓం గుహ్యవిద్యాయై నమః
ఓం సిద్ధవిద్యాయై నమః
ఓం యోని రూపిణ్యై నమః
ఓం నవయోనిచక్రాత్మికాయై నమః
ఓం వీర రూపాయై నమః
ఓం దుర్గా రూపాయైనమః
ఓం మహా భీషణాయైనమః
ఓం హ్రూం ఘోర రూపిణ్యైనమః
ఓం మహాక్రూరాయై నమః
ఓం హ్రీంహిమాచలనివాసిన్యై నమః
ఓం వరాభయ ప్రదాయై నమః
ఓం విషురూపాయైనమః



ఓం శత్రుభయంకర్యై నమః
ఓం విద్యుద్ఘాతాయై నమః
ఓం శత్రుమూర్ధ్నస్ఫోటనాయై నమః
ఓం విధూమాగ్ని సమప్రభాయై నమః
ఓం మహామాయాయై నమః
ఓం మాహేశ్వర ప్రియాయైనమః
ఓం శత్రుకార్య హానికర్యై నమః
ఓం మమ కార్య సిద్ధి కర్యై నమః
ఓం శత్రూణాం ఉద్యోగ విఘ్నకర్యైనమః
ఓం మమ సర్వోద్యోగ వశ్య కర్యై నమః
ఓం శత్రు పశుపుత్రవినాశిన్యైనమః
ఓం త్రినేత్రాయై నమః
ఓం సురాసుర నిషేవితాయైనమః
ఓం నవగ్రహ శాసిన్యై నమః
ఓం ఆశ్రిత కల్పవృక్షాయై నమః
ఓం భక్త ప్రసన్న రూపిణ్యై నమః
ఓం అనంత కళ్యాణ గుణాభిరామాయైనమః
ఓం కామరూపిణ్యై నమః
ఓం క్రోధ రూపిణ్యై నమః
ఓం మోహరూపిణ్యై నమః
ఓం మదరూపిణ్యై నమః
ఓం ఉగ్రాయై నమః
ఓం నారసింహ్యై నమః
ఓం మృత్యుమృత్యుస్వరూపిణ్యైనమః
ఓం అణిమాది సిద్ధి ప్రదాయైనమః
ఓం అంతశ్శత్రు విదారిణ్యైనమః
ఓం సకల దురిత వినాశిన్యైనమః
ఓం సర్వోపద్రవ నివారిణ్యైనమః
ఓం దుర్జన కాళరాత్ర్యై నమః

ఓం మహాప్రాజ్ఞాయై నమః
ఓం మహాబలాయై నమః
ఓం కాళీరూపిణ్యై నమః
ఓం వజ్రాంగాయై నమః
ఓం దుష్టప్రయోగ నివారిణ్యై నమః
ఓం సర్వ శాపవిమోచన్యై నమః
ఓం నిగ్రహానుగ్రహక్రియానిపుణాయై నమః
ఓం ఇచ్ఛాజ్ఞాన క్రియా శక్తి దాయిన్యై నమః
ఓం బ్రహ్మ విష్ణు శివాత్మికాయై నమః
ఓం హిరణ్య సటాచ్ఛటాయై నమః
ఓం ఇంద్రాది దిక్పాలక సేవితాయైనమః
ఓం పరప్రయోగ ప్రత్యక్ ప్రచోదిన్యైనమః
ఓం ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తిదాయిన్యైనమః
ఓం ఖడ్గమాలా రూపిణ్యై నమః
ఓం నృసింహ సాలగ్రామనివాసిన్యై నమః
ఓం భక్త శత్రు భక్షిణ్యై నమః
ఓం బ్రహ్మాస్త్ర స్వరూపాయై నమః
ఓం సహస్రార శక్త్యై నమః
ఓం సిద్ధేశ్వర్యై నమః
ఓం యోగీశ్వర్యై నమః
ఓం ఆత్మరక్షణ శక్తిదాయిన్యై నమః
ఓం సర్వ విఘ్న వినాశిన్యై నమః
ఓం సర్వాంతక నివారిణ్యై నమః
ఓం సర్వదుష్ట ప్రదుష్ట శిరశ్ఛేదిన్యై నమః
ఓం అధర్వణ వేద భాసితాయై నమః
ఓం శ్మశానవాసిన్యై నమః
ఓం భూత భేతాళ సేవితాయై నమః
ఓం సిద్ధ మండల పూజితాయై నమః
ఓం ప్రత్యంగిరా భద్రకాళీదేవతాయైనమః
ఓం ప్రతిమంత్రభక్షిణ్యై నమః

4. ప్రత్యంగిరా ప్రయోగం - B

ఈ ప్రయోగం ఏదైనా ఏకాదశి నుండి ప్రారంభించవచ్చు. ఇది రాత్రి సమయంలో చేయవలసిన ప్రయోగం. పశ్చిమంగా ముఖం చేసి, ఎఱ్ఱటి ఆసనం మీద ఎఱ్ఱని బట్ట పరచి, దానిపైన స్టీలు ప్లేటును ఉంచి, కుంకుమతో కలిపిన అక్షితలు అందులో పోయాలి. ఆ తరువాత ఏ శత్రువును దండించదలచి మీరు ఈ ప్రయోగం చేస్తున్నారో ఆ వ్యక్తి పేరును రక్తాక్షతలలో వ్రాయండి. దానిపైన ప్రత్యంగిరా యంత్రాన్ని పెట్టండి. "శత్రుమారణఘుటికను" యంత్రం ఎదురుగా నిలపండి. ఆ ప్లేటు చుట్టూ నాలుగు దిశలలో నాలుగు దీపాలను (ఆవనూనె) వెలిగించండి. ఈ దీపాలు అయా దిక్కులకు అధిపతులైన ఇంద్ర, యమ, వరుణ కుబేరులుగా భావించాలి. మీ మనసులోని కోరిక తీర్చుమని ఆదిక్పాలకులను ప్రార్థించండి. యథాశక్తి మీరు ఎరిగిన విధానంలో యంత్రాన్ని ఘుటికను పూజించండి. పూజలో ఎఱ్ఱని పూలు వాడాలి. ఆ తరువాత యంత్రానికి ఎదురుగా ఒక చిన్న గిన్నెను (కటోరి) నిలిపి క్రిందిమంత్రం జపిస్తూ రక్తాక్షతలను మెల్లగా ఆ గిన్నెలోకి జార విడవండి. (అగిన్నెపూర్తిగా నిండేవరకు జపం చేస్తూనే ఉండాలి.)

మంత్రం :

"ఓం ప్రత్యంగిరాయై స్వాహా"

ఈ రక్తాక్షతలను యంత్రం ఉన్న ప్లేటు దీపాల చుట్టూ ముగ్గువేసిన విధంగా వర్తులంగా వేయాలి. తరువాత చేతిలోకి అక్షతలు నీళ్ళు తీసుకొని సంకల్పించి, శత్రుమర్దినీ ఘుటికను ఆసనం క్రిందనొక్కిపట్టి, విభీతికామాలతో క్రింద మంత్రం ఒక మూల జపం చేయాలి.

మంత్రం :

"ఓం శత్రుదారిణ్యై ఫట్"

చివరికి మళ్ళీ ఒక మాల గురుమంత్ర జపం చేసి హారతి ఇవ్వండి.

5. కృత్యాప్రయోగం - A

1. ఈ ప్రయోగం 11 రోజులు చేయాలి. ఏదైనా నెల శుక్లపక్ష దశమికి ఈ ప్రయోగం ప్రారంభించాలి. కేవలం ఈ ప్రయోగం రాత్రి సమయంలోనే చేయాలి.

2. రాత్రి 10 గంటలకు నగ్నంగా స్నానం చేసి, నల్లని లుంగీ ధరించి, నల్లని ఉన్ని ఆసనం మీద, దక్షిణ దిశగా ముఖం చేసి కూర్చోవాలి.

3. కృత్యాయంత్రాన్ని నల్లనువ్వులు, రక్తచందనం, ఎఱ్ఱని పూలతో అర్చించి బెల్లం నైవేద్యం పెట్టాలి.

4. ఈ పూజ, తరువాత జపం కూడా వీరాసనంలోనే చేయాలి.

దేహరక్షా మంత్రం :

"ఓం క్లీం ఐం సర్వ రక్షాయై క్లీం ఐం ఫట్"

ఎడమ చేతిలోకి నీళ్ళు తీసుకొని పై మంత్రం చదువుతూ కుడి చేతిలో శరీరంపైన నీళ్ళు చిలకరించుకోవాలి.

దిశాబంధన మంత్రం :

"క్లీం క్లీం ఐం క్లీం క్లీం స్వాహా"

